ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం | కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో, తాజా సినీవార్తలతో వెలువడుచున్నది | తప్పక చదవండి

ఉదయం ...

విజయవాడ
మంగళవారం
14-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 42
పుటలు : 4
వెల : 18 పైసలు

ఆంధ్ర పత్రిక దినపత్రిక చందా రేట్లు

దినపత్రిక — 0—18 పైసలు (ఆదివారంవాడు వెలువడు పత్రికతోకూడా 18 పైసలు)	పోస్టు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరమునకు —	రు. 62—80	70—00
ఆరు మాసములకు—	రు. 31—40	35—00
మూడు మాసములకు—	రు. 16—20	18—00
1 మాసమునకు —	రు. 5—40	—

సమ్మె ఉపసంహరిస్తేనే రైల్వే సిబ్బంది నాయకులతో చర్చలు: మిశ్రా పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మే 13 : రైల్వే సిబ్బందిసమన్వయ సంఘం నిర్వాహకులతో చర్చలు జరిగాలంటే మొదటి సమ్మె ఉపసంహరించబడాలని రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా పేర్కొన్న పత్రికావిలేఖరులతో యిష్టాగోష్ఠిగా మాట్లాడుతూ పునరుద్ఘాటించారు.

సంప్రదింపులు ఎలా జరిగితే, పరిష్కార సాధనకు చిత్తశుద్ధితో కూడిన ప్రయత్నంగా అవి జరగాలని ఆయన అన్నారు.

సిబ్బంది ఎనిమిది కోర్కెలలోను ఆరింటికి ఈ వరకే అంగీకారం కుదిరిందని శ్రీ మిశ్రా చెప్పారు. సమ్మె ఉపసంహరించబడిన తర్వాత సమన్వయ సంఘం, రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ కలుసుకుని అంగీకారం కుదిరిన అంశాల అమలుపై సంతకాలు చేయవచ్చునని ఆయన పేర్కొన్నారు.

నుగిలిన కోర్కెలలో, రైల్వే ఉద్యోగులను ప్రభుత్వరంగం సంస్థల ఉద్యోగులతో సమానంగా చూడాలన్న కోర్కెను రైల్వేలు ఆమోదించలేవని శ్రీ మిశ్రా తెలిపారు. బోనస్ విషయంలో సమీక్షా సంఘం నివేదిక వచ్చే వరకు ప్రభుత్వం ఆగవలసిందని ఆయన అన్నారు.

సంప్రదింపుల ద్వారా పరిష్కారం సాధించాలన్న ఆత్రుత తమకు లేదన్నవాదాన్ని శ్రీ మిశ్రా తిరస్కరించారు. అయితే సమ్మె ఉపసంహరించబడక పోతే సంప్రదింపులు సాధ్యంకావని ఆయన అన్నారు.

ప్రతిష్టన్న నాయకులతో ప్రధాని సమావేశంలో సూచించబడిన సమాధాన సూత్రాల ప్రకారం ప్రభుత్వం చెప్పిన ప్రకారం కాదని శ్రీ మిశ్రా చెప్పారు. కాని ప్రభుత్వం దానిని ఆమోదించిందని, దానికి కట్టుబడి ఉన్నదని ఆయన తెలిపారు.

రైల్వేలు యిప్పుడు పునర్నిర్మాణం జరుపబడిన పద్ధతులో 65 నుంచి 45 శాతం రైళ్లను నడుపుతున్నాయని వీటిలో ప్రయాణికుల రైళ్లు, గూడ్సు రైళ్లు కూడా ఉన్నాయని శ్రీ మిశ్రా చెప్పారు.

అయితే సమ్మె జరుగుతున్నందున రైల్వేలు సమాధానాలు దశకు తిరిగి చేరుకోలేదని ఆయన అంగీకరించారు.

నేటి వరకు పనికి హాజరు కాకుండా ఉండిన పదివేల మందికి పైగా రైల్వే ఉద్యోగులు నేడు పనిలో చేరారని శ్రీ మిశ్రా చెప్పారు.

ప్రధానితో ప్రతిపక్ష నాయకుల సమావేశం జరిగిన తర్వాత, సంప్రదింపులు ప్రారంభానికి తాము చొరవ గైకొనలేదని, సమ్మె విరమించబడే వరకు తాము చొరవ గైకొనబోవడంలేదని శ్రీ మిశ్రా స్పష్టం చేశారు. సమ్మె ఎంతోకాలం జరగదని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం దృఢ వైఖరి

న్యూఢిల్లీ, మే 13: రైల్వే ఉద్యోగుల సమ్మెతో వ్యవహరించే విషయంలో దృఢ వైఖరినే అనుసరించాలని ప్రభుత్వం సంకల్పించింది.

నిర్బంధంలో వున్న నాయకుల విడుదల కోసం పట్టుబట్టకుండానే, సంప్రతింపుల పునఃప్రారంభానికి రైల్వే ఉద్యోగుల జాతీయ సమన్వయ సంఘం సంసిద్ధతను వెలిబుచ్చినప్పటికీ ప్రభుత్వం పై విధంగా వ్యవహరించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల ఉపసంఘం నేడిక్కడ సమావేశమై సమ్మె పరిస్థితిని సమీక్షించింది. రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా తాజా పరిస్థితి గురించి తన సీనియర్ సహచరులకు తెలియపరిచారు.

—:o:—

లక్నో, మే 13 : ఉత్తర, తూర్పు రైల్వేలలో కార్యాలయాలలోను, వర్క్‌షాపులలోను హాజరైన సిబ్బంది సంఖ్య నేడు మరికొంత మెరుగు పడిందని ఈ రైల్వేల అధికారులు తెలియజేశారు.

లోకోవర్క్‌షాపులో 85 శాతం మంది విధులకు హాజరైనట్లు చెప్పారు.

"అదృష్టవంతుడివా య్! ఈ రైలు సమ్మెలవల్ల మీ ఆవిడ కొంతకాలం పాటు యింటికి రాదుగా!"

బీహారులో సమ్మెపరిస్థితి

పాట్నా, మే 13 : తూర్పు రైల్వేలో అతిపెద్దదైన డీసెల్ షెడ్ సత్రటు స్టేషన్ వద్దవున్నది. రైల్వే సిబ్బంది సమ్మె పరితంగా ఈ షెడ్‌లో పని పూర్తిగా స్తంభించిపోయిందని హజారీబాగ్ జిల్లా మేజిస్ట్రేట్ నిన్న ఇక్కడ పత్రికల వారితో చెప్పారు.

అయినా ప్రత్రటు ధర్మల్ విద్యుత్ కేంద్రానికి బొగ్గు సరఫరాకు తాము అన్ని చర్యలూ తీసుకున్నామన్నారు.

హజారీబాగ్‌లో లోకోసిబ్బంది మామూలుగానే పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. తమ జిల్లాలో అల్లర్లు లేవని చెప్పారు.

గయ, డెహ్రీఆన్‌సోల్ మధ్య గల నాలుగు స్టేషన్లు మూతపడివున్నాయన్నారు.

మద్రాసులో

మద్రాసు, మే 13 : మద్రాసు నుంచి నేటి ఉదయం దూరప్రాంతాలకు వెళ్లేమూడు రైళ్ళు బయలుదేరినవి. ఇవి బృందావన్, దాదర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లు, మీటర్‌గేజి సెక్షన్‌లో పాండ్య8, కన్యాకుమారి ఎక్స్‌ప్రెస్‌లు, త్రివేంద్రం మెయిల్ మూడు గంటలు ఆలస్యంగా ఎగ్మూర్ స్టేషన్ చేరుకున్నవి.

ఎలక్ట్రిక్ రైళ్ళు యదావిధిగా నడుస్తున్నవి.

బసుమతిరకం బియ్యానికి గిరాకీ

న్యూఢిల్లీ, మే 13: భారత్ నుంచి బసుమతి రకం బియ్యం (బెంగాల్‌లో వండించేవి) కావాలని పశ్చిమ ఆసియా, బ్రిటన్, మారిషస్, అమెరికా, హాంకాంగ్, కెనడా, సింగపూర్, ఫిజీ, నైజీరియా, పశ్చిమ జర్మనీ ఆస్ట్రేలియా, ఫిజీ, కీన్యా, జాంబియా, స్విట్జర్లాండు దేశాలు కోరుతున్నట్టు రాజ్యసభలో ప్రకటన జరిగింది. ఈ బియ్యాన్ని అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న ధరలనుబట్టి అమ్మడం జరుగుతున్నది.

హవురా స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ

కలకత్తా, మే 13 : తూర్పు, ఆగ్నేయ రైల్వేలకు కూడలిస్థానమైన హావురాస్టేషన్‌లో నేడు ప్రయాణికుల రద్దీ కనిపించిందని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నాడు.

నేటి ఉదయం 9.10 గంటల సమయ ప్లాట్‌ఫారాల మీద వేలాది ప్రయాణికులు కనిపించారు. సబర్బన్ రైళ్ళు రాకపోకలు నేడు మెరుగు పడినవి.

టిక్కెట్ కౌంటర్ల వద్ద కొద్దిమంది రైల్వే ఉద్యోగులు వున్నారు.

కొంతమంది పూడ్చువారు కూడా ప్లాట్‌ఫారాలను శుభ్రం చేస్తున్నారు. ప్లాట్‌ఫారం గేట్లవద్ద రైల్వే సిబ్బంది లేరు. రైల్వే పోలీసు, సరిహద్దు భద్రతా దళాలు, సి. ఆర్. పి. దళాలు ప్లాట్‌ఫారాలమీద గస్తీ తిరుగుతున్నవి.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 13 : విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 99. డిగ్రీలు. (ఫారన్‌హీట్).

శాంతి, సహకారాలకై కృషి కొనసాగింపు: భారత్, బంగ్లా ప్రధానుల శపథం

న్యూఢిల్లీ, మే 13 : శాంతి, మామూలు పరిస్థితి స్థాపన, మహాకలంకోసం కృషిని కొనసాగిస్తామని భారత్, బంగ్లాదేశ్ ప్రధానులు శపథంచేస్తూ, ఉపఖండంలో మామూలు యిరుగు పొరుగు సత్సంబంధాలు నెలకొల్పగలిగేందుకుగాను పాకిస్తాన్ కూడా అదుగు జాడలో వ్యవహరించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

అందరికీ ప్రయోజనం కలుగడానికి గాను పూర్తి అవగాహన, సౌర్యమైనంత ఎక్కువ సహకారం నెలకొనడానికిగాను భారత్, బంగ్లాదేశ్‌లకే గాక ఉపఖండం అంతటికీ శాంతి అత్యవసరమని శ్రీమతి గాంధి, షేక్ ముజిబుర్ రెహమాన్ భావించారు.

భారత్, బంగ్లాదేశ్ ప్రధానులు నేటి ఉదయం రెండవ దఫా చర్చలు జరిపారు. వారి మంత్రివర్గ సహచరులు, అధికారులు చర్చల్లో వారితో పాల్గొన్నారు. ఈ సమావేశం గంటసేపు జరిగింది. నిన్న సాయంత్రం రెండు బృందాలు వాణిజ్య, ఆర్థిక సహకారంపై ఆ తర్వాత వివరంగా చర్చలు జరిపాయి.

ఉపఖండంలోని అన్ని దేశాలు ఒండొరుల ప్రయోజనం నిమిత్తం సన్నిహితంగా సహకరించుకునే రోజు రావాలన్న ఆశాభావాన్ని ఉభయ ప్రధానులు వ్యక్తం చేశారు.

నిన్న రాత్రి పెకింగ్‌లో జరిగిన విందులో చైనా ఉపప్రధాని శ్రీ తెంగ్‌సియావోపింగ్ పాకిస్తాన్ ప్రధాని భుట్టో చేసిన ప్రసంగాలను గురించి ఉభయ ప్రధానులు ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

—:o:—

హర్యానాలో విద్యుత్ సంక్షోభం

చండీగఢ్, మే 13 : విద్యుచ్ఛక్తి లభ్యంకాని ఫలితంగా హర్యానాలో పరిశ్రమలలో పని స్తంభించిపోయింది. విద్యుచ్ఛక్తి రాత్రిపూటకు మాత్రమే సరఫరా చేస్తున్నారు.

ఢిల్లీ విద్యుత్ కేంద్రం నుంచి రోజుకు 12 లక్షలయూనిట్లు సరఫరా అయ్యేది. కాని అక్కడ జనరేటర్ లోపంవల్ల సరఫరా నిలిచిపోయిందని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ప్రతినిధి చెప్పారు.

—:o:—

అహ్మదాబాద్ ప్రాంతంలో రైళ్ళ పరిస్థితి మెరుగు

అహ్మదాబాద్, మే 13 : అహ్మదాబాద్ ప్రాంతంలో నేడు మరికొన్ని రైళ్ళను పునరుద్ధరించారు. మరికొంతమంది సిబ్బంది విధులకు హాజరయినారని పశ్చిమ రైల్వే అధికారులు తెలియ జేశారు.

ఇంజనీరింగ్, సిగ్నల్‌వర్క్‌షాపులకుచెందిన 250 మంది ఉద్యోగులు నేడు సబర్మతి జంక్షన్ వద్ద విధి నిర్వహణకు హాజరయినారని వీరు చెప్పారు. సమ్మెకు పూర్వం మూసివేయబడిన 16 స్టేషన్‌లలో 13 స్టేషన్ లను తిరిగి తెరిచారు.

ప్రయివేట్ వైద్యకళాశాలల స్వాధీనానికి సిఫార్సు

న్యూఢిల్లీ, మే 13 : విరాళాలు వసూళ్లు చేస్తున్న ప్రయివేట్ వైద్య కళాశాలలను స్వాధీనం చేసికొనడంగాని, అలాంటి ఫీజులు వసూలు చేయనందున కలిగే నష్టాన్ని భర్తీ చేస్తూ ఆర్థిక సహాయం చేయడంగాని చేయాలని ప్రభుత్వానికి రాజ్యసభ దరఖాస్తుల విచారణ సంఘం సిఫార్సు చేసింది.

నేడే సంఘం 42వ నివేదికను రాజ్యసభకు సమర్పించారు. వైద్య కళాశాలలో విరాళాల వసూలువల్ల విద్యా ప్రమాణం తగ్గిపోయిందని ఈ నివేదికలో పేర్కొన్నారు.

గ్రాడ్యుయేట్ వైద్య విద్య రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయంగా ఉన్నదనీ అందువేత వైద్య కళాశాలలు విరాళాలు వసూలు చేయడం తనకు ఇష్టం లేకపోయినప్పటికీ కేంద్రప్రభుత్వం ఎలాంటి నిరోధక చర్యను తీసుకోవలేక పోతున్నదని తాము సేకరించిన సాక్ష్యంలో ప్రభుత్వ ప్రతినిధి చెప్పినట్లు నివేదికలో పేర్కొన్నారు.

తమ వైద్య కళాశాలలోని 50 శాతం సీట్లను విరాళాల ప్రాతిపదికగా ఇవ్వగలమన్న నాగపూర్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రతిపాదన మమ ప్రస్తావించి, ఈ సూచనను మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించలేదన్నారు. వైద్య కళాశాలను ఈ విధంగా నడుపుతున్నందుకు కార్పొరేషన్‌కు తగిన ఆర్థిక సహాయం చేయడంగాని, కాలేజిని స్వాధీనం చేసుకోవడంగాని చేయవలసిందని మహారాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సూచించింది.

రైల్వే సమ్మె: ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాజ్యసభ నుంచి ప్రతిపక్షాల నిష్క్రమణ

న్యూఢిల్లీ, మే 13 : రైల్వేసమ్మె విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న "నియంతృత్వ, అనాగరిక విధానానికి" నిరసనగా సి.పి.ఐ., జనసంఘ్, బి. కె. డి., సి. పి. ఎం., ఎస్. పి., ఎస్. ఎస్. పి., డి. ఎం. కె. సభ్యులు నేడు రాజ్యసభ నుంచి నిష్క్రమించారు.

రైల్వే ఉద్యోగుల పోరాటానికి సంబంధించిన జాతీయ సమన్వయ సంఘపు కార్యాచరణ (సంఘంతో మంతనాలు ప్రారంభించవలసిందిగాను, పరుపుకోసం ప్రాకులాడకుండా సత్వర పరిష్కారాన్ని సాధించవలసిందిగాను ఈ పార్టీల నాయకులు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

జనసంఘం సభ్యుడు శ్రీ డి. తెంగారీ రైల్వే ఉద్యోగుల సమ్మె గురించి ప్రస్తావిస్తూ సంప్రతింపులను పునఃప్రారంభించడానికి జాతీయ సమన్వయ సంఘం తన సంసిద్ధతను తిరిగి వ్యక్తం చేసినదని అన్నారు. సంప్రతింపులు ద్వారా పరిష్కారాన్ని కుదుర్చుకోవలసిందిగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

కార్మికులు సమ్మెకు నోటీసు యిచ్చినప్పుడు వారితో చర్చలు జరుపడం నాగరిక దేశాలలో సంప్రదాయమని, సమ్మె నోటీసును 100 కార్మిక సంఘాలు జారీ చేశాయని, సమ్మె ఉపసంహరణ నిర్ణయాన్ని ఈ సంఘాల నాయకులందరూ మాత్రమే తీసుకోవాలని ఆయన అన్నారు.

—:o:—

ఫెర్నాండెజ్ కేసు 20కి వాయిదా

న్యూఢిల్లీ, మే 13 : రైల్వే సిబ్బంది జాతీయ సమన్వయ సంఘం కన్వీనర్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌ను అంతరంగిక భద్రతా పరిరక్షణ శాసనంక్రింద నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ దాఖలయిన రిట్ దరఖాస్తు విచారణను ఢిల్లీ హైకోర్టు నేడు తిరిగి మరొక వారం రోజులకు అనగా మే 20 కి వాయిదా వేసింది.

రిట్ దాఖలు చేసిన శ్రీమతి లీలాకబీర్ ఫెర్నాండెజ్ (శ్రీ ఫెర్నాండెజ్ సతీమణి) న్యాయవాది ఈ వాయిదా కోరారు. నిర్బంధకారణాలను గురించి ప్రస్తుతం టిహార్ జైలులో వున్న శ్రీ ఫెర్నాండెజ్ నుంచి ఆదేశాలు రానందున వాయిదా యివ్వాలని ఆయన అడిగారు.

గుల్బర్గాలో పెట్రోలు రేషనింగ్

గుల్బర్గా, మే 13: రైల్వే సమ్మెకాలంలో పెట్రోలును పొదుపుగా వాడడానికిగాను గుల్బర్గా బిల్లాలో భారీ—మధ్యరకం వాహనాలకు పెట్రోల్, డీసెల్ ఆయిల్ రేషనింగ్ ప్రవేశపెట్టారు.

మే 15 నుంచి కొత్త తంతి, తపాలా రేట్లు వసూలు

న్యూఢిల్లీ, మే 13 : కొత్త తంతి, తపాలా, టెలిఫోన్ సంకలు మే 15 నుంచి అమలులోకి వస్తాయి.

దీనిప్రకారం పోస్టు కార్డు ధర 15 పైసలు, ఇన్‌లాండ్‌కవర్ ధర 20 పైసలు, కవరుధర 25 పైసలు అవుతుంది.

దేశంలోని వివిధ ప్రాంతాలకు, విదేశాలకు పంపే వాటి రిజిస్ట్రేషన్ రుసుము రూ—1—25 పైసలుగా ఉంటుంది. బంగీ తపాలా రుసుమును ప్రతి 500 గ్రాములకు రూ 1—50గా ఉంటుంది.

పది రూపాయలలోపు విలువగల వస్తువుల వి. పి. తపాలా రుసుము 20 పైసలు, పది రూపాయల విలువను మించిన వాటిపై 50 పైసలు వసూలు చేస్తారు.

సాధారణ తంతి విషయంలో మొదటి 8 మాటలకు రూ 1—50, జరూరు తంతి విషయంలో 3 రూపాయలు వసూలు చేస్తారు. అదనపు మాటలకు వసూలు చేసే రుసుములో పెంపుదల లేదు.

శుభాకాంక్షల తంతులకు, పత్రికలకు పంపే తంతులకు కూడా ఈ రుసుముల హెచ్చింపు జరుగలేదు.

టెలిఫోన్ అద్దె మూడు మాసాలకు 125 రూపాయలు (పదివేల రైళ్లకు పైబడిన ఎక్చేంజిలు ఉన్న చోట) వసూలు చేస్తారు. మూడు మాసాలకాలంలో 300 కాల్స్‌కు మించిన ప్రతిఒక 'కాల్'కు 25 పైసలు తీసుకుంటారు.

20 కిలోమీటర్లలోపు దూరం గల ప్రాంతాలకు మూడు నిముషాలు ట్రంక్‌కాల్ మాట్లాడితే వసూలు చేసే రుసుమును 25 పైసలకు తగ్గించారు.

పదివేల కిలోమీటర్లు దాటిన దూరం గల ప్రాంతానికి మూడు నిముషాలు సాధారణ ట్రంక్ కాల్ చేస్తే 16 రూపాయలు వసూలుచేస్తారు.

శ్రీ వేమరాజు భానుమూర్తికి పంజాబ్ విశ్వవిద్యాలయం సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 13 : ప్రముఖ తెలుగు సైన్సు రచయిత, పత్రికా సమాచారవిభాగంలో ఉపప్రధాన సమాచారశాఖాధికారి శ్రీ వేమరాజు భానుమూర్తికి పంజాబ్ విశ్వవిద్యాలయంవారు తమ తదుపరి స్నాతకోత్సవ సభలో ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని యివ్వడం ద్వారా గౌరవించదలచుకున్నారు.

శ్రీ భానుమూర్తి గురుగ్రంథసాహెబ్‌ను గురుముఖి భాషనుంచి తెలుగులోకి అనువదించి సిఖ్కు మతానికి చేసిన సేవకు గుర్తింపుగా ఆయనను ఈ విధంగా సన్మానించాలని విశ్వవిద్యాలయం సిండికేట్ నిర్ణయించింది. శ్రీ భానుమూర్తికి ప్రశంసా పత్రంతోపాటు నాలుగువేల రూపాయల రొక్కం బహుమతిని కూడా యిస్తారు. గురుగ్రంథసాహెబ్‌ను మరో భారతీయ భాషలోనికి అనువదించిన తొలి సిఖ్కు మతేతరుడు శ్రీ భానుమూర్తి.

నష్టం వస్తున్న టీ తోటల స్వాధీనానికి బిల్లు

న్యూఢిల్లీ, మే 13 : నష్టం వస్తున్న, మూతపడిన తేయాకు తోటల నిర్వహణకు స్వాధీనపరచుకోవడానికి ప్రభుత్వం శాసనం తీసుకువస్తుందని వాణిజ్య మంత్రి ప్రొఫెసర్ డి. పి. చటోపాధ్యాయ నేడు రాజ్యసభలో చెప్పారు.

నామమాత్రంగా లాభం వచ్చే వాటి ఆర్థిక పరిస్థితులను దర్యాప్తు చేయాలని కూడా సంకల్పించబడిందని ఆయన చెప్పారు.

—:o:—

లెబనాన్‌పై ఇజేల్ విమానదాడి

టెల్‌అవీవ్, మే 13: ఇజేల్ విమానాలు నేటి ఉదయం లెబనాన్ దక్షిణ సరిహద్దులోని ఆనద్‌గెరిల్లాస్థావరాలపై బాంబులువేశాయి. ఈ దాడి 20 నిముషాలసేపు జరిగింది.

బస్సు చెట్టుకు ఢీకొని బోల్తా: 4 గురి మృతి

రాజకోట, మే 13: నిన్న ఇక్కడకు 40 కిలో మీటర్ల దూరంలో గొండల్ వద్ద ఒక ఆర్. టి. సి. బస్సు చెట్టుకుఢీకొని తల్లక్రిందులైన సంఘటనలో నలుగురు వ్యక్తులు మరణించారు. 31 మంది గాయపడ్డారు.

తీవ్రంగా గాయపడిన తొమ్మిది మందిని జామ్‌నగర్ ఆసుపత్రిలోను, ముగ్గురిని రాజకోట ఆసుపత్రిలోను చేర్చారు. బస్సు 90 కి. మీ. వేగంతో వెడుతుండగా ఈప్రమాదం జరిగిందట.

కాంచరపారా పోలీసు స్టేషన్‌పై దాడి

కలకత్తా, మే 13 : 24 పరగణాల జిల్లాలోని కాంచరపారా పోలీసు స్టేషన్‌పై దాడి చేసి రాళ్ళు రువ్విన ప్రదర్శకులను పోలీసులు లాఠీఛార్జి చేసి తరిమివేశారు.

కాంచరపారా రైల్వే వర్క్‌షాపు గేటు ముందు నిన్న పికెటింగుజరుపుతున్న తొమ్మిది మంది స్త్రీలను, ఒక పురుషుని పోలీసులు అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తీసుకు వెళ్లారు వీరిని విడుదల చేయాలని వెయ్యి మంది స్త్రీలు, పురుషులు నినాదాలు చేస్తూ పోలీసు స్టేషన్‌ను చుట్టు ముట్టారు. రాళ్ల వర్షం కురిపించారు. ఈ సంఘటనలో అయిదుగురు పోలీసులు గాయపడ్డారు. అప్పుడు పోలీసులు లాఠీఛార్జీ జరుపగా పదిమంది గాయపడ్డారు.

గాయపడిన అయిదుగురు స్త్రీలతో సహా మొత్తం పది మందిని అరెస్టు చేశారు.

తూర్పు రైల్వేలో బోగ్గు రవాణాకు ప్రాధాన్యమిస్తున్నారని రైళ్ల రాకపోకల పరిస్థితి కూడా నిన్న నేడు కొద్దిగా మెరుగుపడిందని రైల్వే ప్రతినిధి చెప్పారు.

కర్నాటకలో 110 మంది తాత్కాలిక సిబ్బంది బర్తరఫ్

బెంగుళూరు, మే 13: మైసూరు డివిజన్‌లో 110 మంది తాత్కాలిక ఉద్యోగులను బర్తరఫ్ చేసినట్లు రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ శిశికంఠేశ్వర నేటి సాయంకాలం విలేకరులకు తెలియజేశారు.

దక్షిణమధ్య రైల్వేలో 326 రైళ్ల నడక: 616 మంది అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13 : దక్షిణ మధ్య రైల్వేలోని అన్ని సెక్షన్లలోను మొత్తం 326 ప్యాసింజరు, గూడ్సు రైళ్లు నడుపబడినట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. భగవాన్‌దాస్ ఇవాళ ఉదయం ఇక్కడ సచివాలయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తెలియజేశారు.

రైల్వే సిబ్బంది సమ్మె పరిస్థితిని గురించి శ్రీ భగవాన్‌దాస్ దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులతో చర్చించారు. ఈ రైల్వే మండలంలో నిన్న 80 శాతం రైళ్లు నడిచాయని ఆయన అన్నారు.

సమ్మె సందర్భంగా అరెస్టు అయిన వారి సంఖ్య ఈ ఉదయానికి 616కు పెరిగింది. ఇందులో 139 మందిని రక్షణ నిబంధనల క్రింద, మిగిలినవారిని ఇతర నేరాల క్రింద అరెస్టు చేశారు. మొత్తం అరెస్టు అయిన వారిలో 165 మంది రైల్వే సిబ్బందికి చెందని యితర నాయకులు ఉన్నారు.

దక్షిణ మధ్య రైల్వే నడుపుతున్న రైళ్లలో 70 శాతం ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారు. కొన్ని రైళ్లలో 80 నుంచి 90 శాతం ప్రయాణికులు ఉంటున్నారు.

బొగ్గు వాగనులు

నిన్న కొత్తగూడెం (భద్రాచలం రోడ్ రైల్వేస్టేషన్)లో 528 వాగనులలో బొగ్గు నింపబడింది. ఇది మామూలు రోజులలో జరిపే పనికంటే చాలా ఎక్కువ అని అధికారులు చెప్పారు.

గుంతకల్ వర్క్‌షాపు సిబ్బంది 288 మందిలో 64 గురు పనికి హాజరు అయ్యారనీ, రైళ్లు నడుపు జరపడానికి ఈ సిబ్బంది చాలునని ప్రధాన కార్యదర్శి వివరించారు.

నేడు రాష్ట్రంలోని అన్ని తపాలా కార్యాలయాలు పనిచేస్తున్నాయి అని ఆయన అన్నారు.

విశాఖపట్నం, భాజీపేట, ఛోర్నకల్ స్టేషనులలో సిబ్బంది హాజరు మెరుగు అవుతున్నదని ఆయన తెలిపారు. విశాఖలో పి. డబ్ల్యు. ఆపరేషన్ వర్క్‌షాప్‌లో హాజరు గణనీయంగా మెరుగుతోందన్నారు.

లాల్‌గూడావర్‌క్షాప్‌లో పనికియున్నవారిలో 85 శాతం మంది గైర్హాజరు అవుతున్నారు. లోకో షెడ్‌లో 70 శాతం మంది పనికి హాజరు కావడంలేదు. గుంతకల్‌లో 54 శాతం సమ్మెలో పాల్గొంటున్నారు.

—:o:—

పూనావద్ద ట్రక్కు ప్రమాదం: 4 గురి మృతి

పూనా, మే 13 : ఇక్కడకు పదిమైళ్ళ దూరంలో కత్రజిఘాట్ వద్ద మూడు ట్రక్కులు ప్రమాదానికిలోను కాగా నలుగురు వ్యక్తులు మరణించారు. మరి పదిమంది గాయపడ్డారు. ఈ సంఘటన నిన్నరాత్రి 8 గంటలకు జరిగింది.

ఎన్. జి. వో. ల నిర్ణయం

ఆంధ్ర ఎన్. జి. ఓ. లు మే 15 వ తేదీ మధ్యాహ్న భోజన విరామ సమయంలో రైల్వే సిబ్బందికి మద్దతుగా ప్రదర్శనలు జరుపుతారని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

మే 15 వ రైల్వే సిబ్బందికి మద్దతు, సంఘీభావం వ్యక్తం చేయడానికి స్థానిక కార్మిక సంఘాలు నిర్వహించే ప్రదర్శనలు పూర్తయినంతవరకు, సమావేశాలలో కూడా పాల్గొంటారు.

మే 15 న సమ్మెకు రాష్ట్రంలో 56 కార్మిక సంఘాల నిర్ణయం

హైదరాబాద్, మే 13: రైల్వే సిబ్బంది కోర్కెలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ మే 15 వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొన వలసిందిగా కార్మికులందరినీ ఆదేశించాలని ఎ. ఐ. టి. యు. సి. కి అనుబంధంగా వున్న 42 సంఘాలు, 14 "మిత్ర సంఘాలు" నిన్న నిర్ణయించాయి. ఈ సంఘాల కార్యవర్గాలు నిన్న యిక్కడ సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నాయి.

సంప్రదింపులు జరుగుతుండగా రైల్వే సిబ్బంది నాయకులను అరెస్ట్ చేయడం, రైల్వే కార్మికులపై "పగ సాధింపు" వంటి ప్రభుత్వ "కార్మిక వ్యతిరేక విధానాన్ని" ఈ సమావేశం ఖండించిందని సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది.

సంప్రదింపుల ద్వారా తక్షణం సమస్యను పరిష్కరించవలసిందని ప్రధానికి ఈ సమావేశం ఒక టెలిగ్రాం పంపింది.

రాష్ట్రపతికి శ్రీరాములు విజ్ఞప్తి

రైల్వే కార్మికుల పట్ల మొండి వైఖరిని విడనాడవలసిందిగా ప్రభుత్వానికి సచ్చజెప్ప వలసిందని, అలా సచ్చజెప్పలేకపోతే పదవినుంచి వైదొలగవలసిందని కోరుతూ అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రపతికి ఆయన ఒక తంతి పంపుతూ బ్యాంకు సిబ్బంది సమస్య పై 1954 లో కేంద్ర మంత్రివర్గం నుంచి శ్రీ గిరి వైదొలగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

ఆకాశవాణి వార్తల పట్ల రైల్వే ఉద్యోగుల నిరసన: 75 మంది అరెస్ట్

న్యూఢిల్లీ, మే 13 : రైల్వే సమ్మెకు సంబంధించిన వార్తలను "వక్రించి" చెప్పుతున్నందుకు నిరసనగా "ఆకాశవాణి భవన్" వద్ద నేడు సుమారు 75 మంది రైల్వే ఉద్యోగులు ప్రదర్శన చేయగా, వారిని పోలీసులు అరెస్టు చేశారు.

పార్లమెంట్ రోడ్‌లో నిషేధాజ్ఞలను విధించారు. ఈ రోడ్డులోనికి ప్రవేశించకుండా పహేలీ చౌక్ వద్ద పోలీసులు ఏర్పాట్లు చేసినప్పటికీ, రైల్వే ఉద్యోగులు తెల్లవారగట్లనే ఆకాశవాణిభవన్ సమీపంలో సమావేశమై, ఆకాశవాణి వ్యతిరేక నినాదాలు చేశారు. ఆకాశవాణి భవన్‌గేట్‌లోనికి వారు ప్రవేశించడానికి ముందు వారిని అరెస్టు చేశారు.

శ్రీ కొత్త రఘురామయ్య పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13 : కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు సాయంత్రం ఢిల్లీనుంచి విమానంలో హైదరాబాద్ వస్తారు. 15 ఉదయం ఇక్కడ నుంచి విజయవాడకు విమానంలో వెడతారు. అదే రోజున కారులో ద్వారకా తిరుమల వెళ్లి, తిరిగి ఏలూరు చేరుతారు. 16 రాత్రి ఏలూరునుండి కారులో హైదరాబాద్ వస్తారు. 17 ఉదయం విమానంలో ఢిల్లీ వెడతారు.

హౌరా స్టేషన్‌లో ఎలక్ట్రిక్ రైలు బోగి దగ్ధం

కలకత్తా, మే 13 : తూర్పురైల్వేకు చెందిన ఒక ఎలక్ట్రిక్ రైలుబోగి నేటి ఉదయం హావురాస్టేషన్‌లో పూర్తిగా తగలబడిపోయింది.

రైలు బయలుదేరేముందే ఈ సంఘటన జరిగింది. మంటలు ఇతర బోగీలకు వ్యాపించకుండా వుండేందుకు సక్కనవున్న బోగీలను వెంటనే తప్పించారు. చి

కంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. అష్టమి
1974 వ సం. మే 14 మంగళవారం
మంగళ: బ. అష్టమి: తె. 4.01 ధనిష్ఠ: తె. 4.53, వర్జ్యం: ఉ. 6.36 మొదలు 8.23 వరకు.

1974 వ సం. మే 15 బుధవారం
బుధ: బ. నవమి: 24.00, శతభిష: 24.00, వర్జ్యం: ప. 12.46 మొదలు 2.31 వరకు.

శవలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒడులేయని యొనరించిన
కడుపున యుపేక్షయము తన మస్తంబునకగు దా
శౌకులకు నవి సేయకునికి
కరాయణము పరమ ధర్మవధములు కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. అష్టమి:
మంగళవారం

ప్రచారం

—:o:—

ఇమిలనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి "ఆకాశవాణి" దుర్వినియోగం చేయబడుతోందని ఇటీవల అన్నారు. రైల్వే సమ్మెకి వ్యతిరేకంగా జరిగే ప్రచారం ఆకాశవాణి మీదుగా వెలువడటం, ఆ సంస్థ దుర్వినియోగం అని ఆయన అభిప్రాయపడుతున్నారు. ఆకాశవాణి ద్వారా ప్రసారం అవుతున్న ప్రచారం కొంత రైల్వే సమ్మెదారులకి బాగా వ్యతిరేకంగా ఉండటమే కాక కొన్ని సందర్భాలలో ఒక పరిమితిని దాటి వెడుతున్నదన్న భావం ఎందరికో కల్గి ఉండాలి. రేడియో ద్వారా పత్రికల ద్వారా కూడా అధికారులు రైల్వే సమ్మెదారులకు వ్యతిరేకంగా ఒక ప్రచారోద్యమాన్ని లేవదీశారనవచ్చు. ఒక ప్రకటనలో శత్రువులు సాధించలేనిది కూడా వీరు సాధించగలిగారన్న ఆరోపణ కనిపిస్తుంది. ఇటువంటి ఆరోపణ ద్వేషాలని పెంచుతా యనటంలో సందేహం లేదు. ఇటువంటి ప్రచారం ప్రశాంతమైన వాతావరణం సృష్టించడానికి ఎంతవరకు తోడ్పడుతుందో ఆలోచించి చూడటం అవసరం. ద్వేషాలు రగులుతున్న కొద్ది అలజడులు అధికమయ్యే ప్రమాదంకూడా అధికం అవుతుంది. ప్రచార సాధనాలు అధికారములో ఉన్న కొందరి అదుపులో ఉన్నప్పుడు యదార్థం మరుగుపడే అవకాశాలు ఎక్కువ ఉంటాయి. అసలు ప్రజాస్వామ్యం అంటే వివిధ దృక్పథాల ప్రచారానికి కావలసినంత స్వేచ్ఛ కల్పించటమే అనేవారు కూడా లేకపోలేదు. సమ్మెదారులు, అధికారంలో ఉన్నవారు ఘర్షణపడటం వలన సామాన్య ప్రజలు ఎన్నో ఇబ్బందులకి లోనవుతున్నారు. ఇవి ఇంకా అధికం అవుతాయని ఎదురు చూడవచ్చు. ప్రస్తుతం సమ్మెదారుల నాయకులకి, ప్రభుత్వ ప్రతినిధులకి మధ్య ప్రశాంతమైన వాతావరణంలో మంతనాలు జరగటం అవసరం. రెండు వర్గాల వారు తమ ధోరణులని మార్చుకొన్నప్పుడే ఇది వీలవుతుంది. కేంద్ర ప్రభుత్వోద్యోగుల నిరవధిక సమ్మె విరమించబడటం సంతోషకరమైన వార్త. పరిస్థితులు ఆశాజనకంగా లేకపోయినప్పటికి రైల్వే సమ్మె కూడా ఎంతో త్వరలో ఆగిపోతుందని ఆశించాలి.

చెన్న బస్సుకు ప్రాణ భీతి

బెంగుళూరు, మే 13: కర్నాటక పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి శ్రీ చెన్నబసప్ప, తమ ప్రాణాలకు నిరంతర ప్రమాదం ఏర్పడడంతో రక్షణ వుంటేనే తాము బయటకు వెడుతున్నామని, శక్తిమంతమైన శక్తులు తమకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని కర్నాటక శాసనసభలో తెలియజేశారు.

తమను పదవినుంచి తొలగించడానికి ఇంతవరకు చేసిన కుట్రలో విషలమైన కొందరు కర్నాటాక్టర్లు, హాస్పిటల్‌లోని పార్టీ లాడ్జీలో సమావేశమై, చేతబడులవంటివిచేసే వారిని తమపైకి ప్రయోగించాలని కూడా నిశ్చయించారని తమకు వార్తలు వచ్చినట్లు ఆయన ఆరోపించారు.

తమశాఖ పద్దులపై రెండురోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విషయాలు తెలిపారు. ఆరోగ్యం పరిగా లేనందున ఆయన కొంతసేపు కూర్చున్నారు. ఆవేశంతోవుగిపోతూ, బల్లపై తరచుబాదుతూ ఆయనమాట్లాడారు. 1972మార్చిలో తాము పదవిని స్వీకరించిన తర్వాత పబ్లిక్ వర్క్స్ శాఖకు చెందిన 17 మంది ఆఫీసర్లను పప్పెండు చేయడంలో తమను పదవినుంచి తొలగింపజేయడానికి లేదా శాఖ మార్చడానికి, లేదా ప్రాణ ప్రమాదం కలగజేయడానికి కుట్ర ప్రారంభమైందని ఆయన చెప్పారు. ఒత్తిడికి లొంగకపోవడం అన్నది తమపై ప్రధాన ఆరోపణ అని, స్వార్థపరులు అవతంగా తమపై అబద్ధపు ప్రచారం ప్రారంభించారని ఆయన అన్నారు.

పప్పెండయిన ఇంజనీర్లపై సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేయించడానికి శక్తిమంతులయిన ఆ బృందం చేసిన ప్రయత్నం విఫలం కావడంతో వారు బెదిరించడం ప్రారంభించారని చెబుతూ, ఈ సందర్భంగా ఆయన తమ కార్యదర్శి పంపిన నోట్ చదివారు.

ఫిల్మ్‌డెవలప్‌మెంటు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ (శ్రీ కె. కె. మూర్తి పబ్లిక్‌వర్క్స్ శాఖ కార్యదర్శితో ఫిల్మ్‌స్టూడియో లేఖాట్‌సు గురించి మాట్లాడుతూ, అధికారుల సస్పెన్షన్ వల్ల రాజకీయ వర్గాలలోను, కొందరు శాసన సభ్యులలోను, ప్రజల్లోను కలవరం రేకెత్తిందని పేర్కొన్నట్లు ఆ నోట్‌లోవున్నది. ప్రజా శ్రేయస్సుకోసం శ్రీ చెన్నబసప్పను కాల్చివేయడానికి కూడా వెనుకాడనని వారిలో ఒకరు తనతో చెప్పినట్లు శ్రీ మూర్తి పబ్లిక్‌వర్క్స్ శాఖ కార్యదర్శికి చెప్పారు.

ఆ తర్వాత వివరాలు కావాలని తాము శ్రీ మూర్తిని అడగ్గా ఆయన తప్పించుకున్నారని శ్రీ చెన్నబసప్ప తెలిపారు. ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఆ నోట్‌ను పంపినందుకు ఆయన పబ్లిక్ వర్క్స్ శాఖకార్యదర్శిని అభినందించారు.

ఖమ్మం జిల్లాలో హరిజనులకు భూములు

ఖమ్మం, మే 13: 16మంది హరిజనులకు ఒడ్డెరలకు 15 ఎకరాల చొప్పున భూములు జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. [illegible] పట్టాలు పంచిపెట్టారు. హరిజనులకు 31 ఇళ్ల స్థలాల పట్టాలు కూడా పంచిపెట్టారు.

పి.సి.సి. అధ్యక్షునిపై ప్రధానికి ఎం.పి.శ్రీ కొమ్మూరెడ్డి ఫిర్యాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 13: తనను అవమానపాలు చేయడానికి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ప్రారంభించినట్లు చెప్పబడుతున్న ప్రచారం గురించి లోకసభలోని సీనియర్ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కొమ్మూరెడ్డి సూర్యనారాయణ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి ఫిర్యాదు చేశారు.

శ్రీ సూర్యనారాయణ ప్రధానమంత్రికి ఒక లేఖను వ్రాస్తూ, ఏలూరు లోకసభా నియోజక వర్గం నుంచి పోటీ చేయడానికి కాంగ్రెస్ టికెట్ నిరాకరించబడడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా యిచ్చిన అప్పటి ఎ. ఐ. సి. సి. సభ్యుడయినటువంటి శ్రీ వెంకటనారాయణ వంటి వ్యక్తికి రాష్ట్రంలో పార్టీ భవిష్యత్తును తీర్చి దిద్దే బాధ్యతను మార్గదర్శకత్వ బాధ్యతను అప్పగించడంతో పార్టీ ప్రతిష్టకు, ప్రయోజనాలకు, నాయకత్వం ప్రతిష్టకు ప్రయోజనాలకు ముప్పు ఏర్పడిందని వేరే చెప్పనవసరం లేదని పేర్కొన్నట్లు తెలిసింది. శ్రీ వెంకటనారాయణ మధ్యంతర ఎన్నికలలో స్థానిక భూస్వాములు, బ్రహ్మత్తర కూటమి పక్షాల మద్దతుతో పోటీ చేసి వోడిపోయారని ఆ లేఖలో వివరించారు.

కాంగ్రెస్‌పార్టీ నాయకత్వాన్ని నిందిస్తూ శ్రీ వెంకటనారాయణ ఆ ఎన్నికల సమయంలో ఒక సుదీర్ఘమయిన ప్రకటనకూడా చేశారని లేఖలో పేర్కొన్నారు.

శ్రీ వెంకటనారాయణ మరుసటి కొన్ని స్థానిక వారపత్రికలు శ్రీ వెంకటనారాయణకు ప్రధానమంత్రి తదితర కేంద్రనాయకులకు మధ్య జరిగినట్లు చెప్పబడుతున్న సంభాషణలు ప్రాతిపదికగా తనపై కొన్ని తప్పుడు ఆరోపణలు చేశాయని శ్రీ సూర్యనారాయణ తన లేఖలో ఉటంకించారు.

—:o:—

బస్సు ప్రమాదంలో ఇద్దరు పుట్‌బోర్డు ప్రయాణీకుల మృతి

మద్రాసు, మే 13: నగర రోడ్డురవాణా సంస్థ బస్సులో పుట్‌బోర్డుపై నిలబడి ప్రయాణం చేస్తున్న యిద్దరు యువకులు ప్రమాదంలో మరణించారు.

వీరు ప్రయాణం చేస్తున్న బస్సు మరోక బస్సును దాటి ముందుకు వెడుతుండగా, ప్రమాదం జరిగిందని తెలుస్తున్నది. బస్సును అధిగమించే సందర్భంలో వీరు దెబ్బలుతగిలి పడిపోయారు. ఆసుపత్రికి తీసుకు వెడుతుండగా మరణించారు.

డ్రయివరును, కండక్టరును నిర్బంధం లోకి తీసుకున్నారని పోలీసులు చెప్పారు.

హైదరాబాద్ నుంచి ఢిల్లీకి రద్దీ

హైదరాబాద్, మే 13: దూరప్రాంతాల రైళ్ళు, శివారు రైళ్ళు నేడు కూడాఆలస్యాలు ప్రకారం నడుస్తున్నాయి.

బొంబాయి—హైదరాబాద్, దక్షిణఎక్స్‌ప్రెస్ రైళ్ళు కొద్ది ఆలస్యంగా నడ్చాయి. బెజవాడ, పార్టి —వైజయంత్ ప్యాసెంజర్లు రైళ్ళు ఇక్కడ నుంచి వెళ్ళాయి. మీటర్ గేజ్‌లో అజంతా ఎక్స్‌ప్రెస్‌లు, సికింద్రాబాద్—నుమ్మాడ్ ప్యాసింజర్లు, సికింద్రాబాద్ బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌లు, సికింద్రాబాద్ ద్రోణాచలం ప్యాసింజర్లు షెడ్యూలు ప్రకారం నడుస్తున్నాయి.

స్థానిక రైళ్ళ నిండా ప్రయాణీకులు ఘంటున్నారు. రెయిటింగ్ లిస్టులో తమపేరు 39వ స్థానంలో వున్నదని ఢిల్లీ వెళ్ళదలచిన ఒక ప్రయాణికుడు చెప్పిన దానినిబట్టి ఢిల్లీ వెళ్లే ప్రయాణీకుల సంఖ్య బాగా ఎక్కువగా వున్నదని తేలుతోంది.

చైతన్య ఆచూకీ తెలిసినవారికి బహుమతి వార్త ఖండన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13: దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, సమన్వయ సంఘం కన్వీనరు శ్రీ ఎ. వి. కె. చైతన్య ఆచూకీ తెలిసినవారికి రు. 3 వేల బహుమతి యివ్వబడుతుందని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తను అధికార ప్రతినిధి ఒకరు ఖండించారు.

శ్రీ చైతన్య అరెస్ట్ ఆచూకీ కోసం రైల్వే శాఖవారు, పోలీసులు కాని ఎట్టి బహుమతి ప్రకటించలేదని ఆయన అన్నారు.

—:o:—

రు. 250 కనీస వేతనం కోసం విజ్ఞప్తి

హైదరాబాద్, మే 13: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగవ తరగతి ఉద్యోగులు తమ కనీస వేతనం రూ. 250 పెంచాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ఉద్యోగుల సంఘం కార్యవర్గం నిన్న సాయంత్రం శ్రీ కె. కాలకృష్ణ అధ్యక్షతన సమావేశమయ్యి నాలుగవ తరగతి ఉద్యోగులకు 15 శాతం మధ్య భత్యం యివ్వాలనికూడా అభ్యర్థించింది.

గ్రామ స్థాయిలో కూడా నిఘాసంఘాలు: అవినీతి నిరోధనకు ప్రభుత్వం చర్య

(స్వకీయ విలేఖరి)

బందరు, మే 13: అవినీతి, లంచగొండితనం, దొంగ నోట్లు, చెలామణీ అరికట్టేందుకు కాంగ్రెసుపార్టీ త్వరలో విప్లవాత్మక చర్యలు తీసుకోబోతున్నది.

నిఘా సంఘాలు గ్రామ, తాలూకా, జిల్లా స్థాయిలలో ఏర్పాటవుతాయి. గ్రామ కమిటీలో ఏభయిమంది, తాలూకా కమిటీలో 500 మంది, జిల్లాస్థాయి సంఘాలలో వేయిమంది సభ్యులుంటారు. వి. ఎస్. డబ్ల్యు. లు మొదలు జిల్లా అధికారులతోపాటు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, సమితి అధ్యక్షుల విషయంలో కూడా ఈ కమిటీలు ఎప్పటికప్పుడు పౌర ప్రవర్తనను గమనిస్తూ అవసరమైతే ఎదుర్కొనవలసి ఉంటుందనీ, అందుచేత విస్తృత సంఖ్యలో కమిటీలు ఏర్పాటుచేయబోతున్నట్లు వి. సి. సి. ప్రధాన కార్యదర్శి జి. సోమశేఖర్ నిన్న అవనిగడ్డలో కార్యకర్తల సభలో మాట్లాడుతూ చెప్పారు.

విద్యామంత్రి ప్రభుతులు మాట్లాడారు.

పాఠ్యగ్రంథాలు: విద్యామంత్రి వివరణ

పాఠ్య గ్రంథాలు 83 రకాలకు ఇప్పటికే 63 రకాలు అచ్చు అయ్యాయి అనీ, మిగిలినవి నూతన నెలాఖరుకు అచ్చు అవుతాయనీ రాష్ట్ర విద్యామంత్రి శ్రీ మందలి వెంకట్రప్పారావు నిన్న ఇక్కడ చెప్పారు.

గతంలో ఈ పుస్తకాలు సకాలంలో వెలువడడం లేదని విమర్శ ఉంది.

కొట్టాయం, మే 13: కేరళ రోడ్డు రవాణా సంస్థ వారి ప్లీలస్—తెక్కాడి ఫాస్టు పాసింజరు బస్సు కుమిలి వద్ద ప్రమాదానికి గురయింది. 22 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వారిలో యిద్దరికి తీవ్ర గాయాలయినాయి. ప్రమాదం కారణాలు, యితర వివరాలు తెలియరాలేదు.

రు. 250 కనీస వేతనం కోసం విజ్ఞప్తి

హైదరాబాద్, మే 13: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నాలుగవ తరగతి ఉద్యోగులు తమ కనీస వేతనం రూ. 250 పెంచాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ఉద్యోగుల సంఘం కార్యవర్గం నిన్న సాయంత్రం శ్రీ కె. కాలకృష్ణ అధ్యక్షతన సమావేశమయ్యి నాలుగవ తరగతి ఉద్యోగులకు 15 శాతం మధ్య భత్యం యివ్వాలనికూడా అభ్యర్థించింది.

మైసూరు డివిజన్‌లో రైలు సర్వీసులు పూర్తిగా పునరుద్ధరణ

బెంగుళూరు, మే 13: నైరుతి రైల్వే మైసూరు డివిజన్‌లో రైళ్ళ సర్వీసులను సమ్మెముందు నాటిస్థాయికి పునరుద్ధరించడం జరిగిందని డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. ఎస్. శ్రీకంఠేశ్వర నేడిక్కడ ప్రకటించారు.

రైల్వే ఉద్యోగులు సమ్మెప్రారంభించినేటికి ఆరవరోజు. డివిజన్‌లోని 13500 మంది ఉద్యోగులలో 15 శాతంమంది ఇప్పటికే గైరు హాజరయినప్పటికి వివిధ మార్గాలలో 28 ప్రయాణీకుల రైళ్ళను నడుపుతున్నామని శ్రీకంఠేశ్వర అన్నారు. బెంగుళూరు—మద్రాసు బృందావన్ ఎక్స్‌ప్రెస్‌ను, బెంగుళూరు—మద్రాసు ఎక్స్‌ప్రెస్‌ను కూడా నేడు పునరుద్ధరించామన్నారు.

లోకోషెడ్లన్నీ మామూలుగానే పని చేస్తున్నాయని సరకుల రైళ్ళ రాకపోకల స్థితి బాగా మెరుగు పడిందని ఆయన తెలిపారు.

—:o:—

అస్సామ్‌లో 15న సార్వత్రిక సమ్మె

గౌహతి, మే 13: రైల్వే సిబ్బందిసమ్మెకు మద్దతుగా ఈ నెల 15వ తేదీన రాష్ట్ర మంతటా సార్వత్రిక సమ్మె జరపాలని అస్సామ్‌లోని ట్రేడ్‌యూనియన్‌ల సంయుక్త కార్యాచరణ సమితి నిన్న నిర్ణయించింది.

మాంఛీర్‌లో కర్ఫ్యూ: కొట్లాటలో కేంద్ర ఉపమంత్రి యాదవ్‌కు గాయాలు

మాంఛీర్, మే 13: కాంగ్రెసు పూరేగింపుదారులకు చత్రసంఘర్ష సమితి ప్రదర్శకులకు మధ్య నిన్నిక్కడ తీవ్రమైన కొట్లాట జరిగింది. సాయంత్రం నుండి ఉదయంవరకు పట్టణంలో కర్ఫ్యూ విధించారు. కేంద్ర విద్యా ఉపమంత్రి శ్రీ డి. పి. యాదవ్‌కు కూడా యీ సంఘర్షణలో గాయాలయినాయి. మొత్తం 75 మందికి దెబ్బలు తగిలాయి.

మూకల చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగం చేశారు. కాల్పులు కూడా జరిపారు. కాల్పులలో ఒకరు గాయపడ్డారని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

నిన్న మాంఛీర్ బంద్‌కు పిలుపు ఇచ్చిన చత్రసంఘర్ష సమితి స్థానిక కార్యాలయం దగ్ధమయిన అనంతరం పట్టణంలో ఉద్రిక్తత పెరిగింది.

చత్రసంఘర్షసమితి ఉద్యమాన్ని వ్యతిరేకించేందుకు ప్రదర్శనలు నిర్వహించతలపెట్టిన మాంఛీర్ కాంగ్రెస్ కమిటీ నిన్న కేంద్ర ఉపమంత్రి శ్రీ యాదవ్, రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ చంద్రశేఖర్‌సింగ్‌ల నాయకత్వాన పూరేగింపు జరిపింది.

ఈ పూరేగింపు నినాదాలతో చౌక్ ప్రాంతానికి రాగానే, సమితి వారు వారికి ప్రతినినాదాలు చేశారు. ఘర్షణ పెరిగింది. ఈ లోగా స్థానికులు గుమికూడి పూరేగింపు దార్లపై దాడి చేశారు. పోలీసులు జోక్యం చేసుకుని బాష్పవాయువు ప్రయోగించి, లాటీ చార్జీ చేశారు. చివరకు కాల్పులు జరపగా ఒక వ్యక్తి గాయపడ్డాడు.

వార్షిక ప్రణాళిక పెట్టుబడి రు. 4800 కోట్లు: ధారియా వెల్లడి

న్యూఢిల్లీ, మే 13: రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్థిక మంత్రిత్వశాఖసహా వివిధ కేంద్రమంత్రిత్వశాఖలతో సంప్రతించినమీదట వార్షిక ప్రణాళిక పెట్టుబడి 4800 కోట్ల రూపాయలుగా నిర్ణయించినట్టు కేంద్ర ప్రణాళికాశాఖ సహాయమంత్రి శ్రీ మోహన్ ధారియా యిటీవల లోకసభలో శ్రీ ఆర్. వి. స్వామినాథన్‌కు తెలిపారు.

తమిళనాడు వార్షిక ప్రణాళిక పెట్టుబడి 165 కోట్లు నుంచి 112 కోట్ల రూపాయలకు తగ్గించినట్టు అయన చెప్పారు.

—:o:—

సమ్మెకు ఆంగ్లో ఇండియనుల విముఖత

మద్రాసు, మే 13: శ్రీ డి. వి. డి. మాంటీ, ఎం. ఎల్. సి. అఖిలభారత ఆంగ్లోఇండియన్ సంఘం అధ్యక్షుడు నేడొక ప్రకటన ద్వారా ఆంగ్లోఇండియన్‌లు జమ పాత ఉత్తమసాంప్రదాయాల ప్రకారం ఈ సమ్మెకాలంలో జాతికి ఆండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు.

కాకరాలలో పిడుగుపాటు: ఒక స్త్రీ మృతి

కొత్తగూడెం, మే 13: ఇక్కడకు సమీపంలోని కాకరాల గ్రామంలో మొన్న ఆదివారం రాత్రి పిడుగుపడడంలో అదెమ్మ అనే 30 సంవత్సరాల స్త్రీ అక్కడికక్కడే మరణించినదని, 55 సంవత్సరాల వయస్సుగల పల్లమ్మ, 15 సంవత్సరాల వయస్సుగల ముత్తయ్య గాయపడినారని కొత్తగూడెం సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. సీతారామారావు తెలియజేశారు. 17 ఇండ్లుకూడా పరశురామప్రీతి అయినాయి. 50 వేల రూపాయలు లస్తి నష్టం జరిగింది. అగ్నిబాధితులకు సహాయం అందజేయాలని ప్రభుత్వానికి సమితి అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు. (స్వ.వి.)

—:o:—

లారీ ప్రమాదం: స్త్రీ మృతి

బందరు, మే 13: గత రాత్రి ఇక్కడికి సమీపంలోని సుల్తానగరం వద్ద లారీప్రమాదంలో ఒక స్త్రీ అక్కడికక్కడే చనిపోయింది. మరో పురుషుడు తీవ్ర గాయాలకు లోనై, స్పృహలేని స్థితితో ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చబడ్డాడు. వీరిరువురూ ఎవరో తెలియలేదు. వీరివద్ద చేతలు పట్టే వలలు, ట్రాన్సిస్టరు ఉన్నట్లు తెలిసింది. లారీ పరారయింది.

ఆర్. టి. సి. బస్సు, రిక్షా ఢీ: ఒకవ్యక్తి మృతి

నిన్నరాత్రి వలందపాలెం వద్ద ఆర్. టి. సి. బస్సు రిక్షాను ఢీకొన్నందున రిక్షా డ్రైవరు అక్కడికక్కడే మరణించాడు. ఆ రిక్షాలో ఉన్న స్థానిక మందుల షాపు యజమాని శ్రీ గోపాల్‌కు తీవ్ర గాయాలు తగిలినందున ఆయనను ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. పోలీసు దర్యాప్తు సాగుతోంది. (స్వ. వి.)

పాలలో కల్తీ: రాజధానిలో ఫిర్యాదులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13: పాలలో పెద్ద ఎత్తున కల్తీ జరుగుతున్నట్లు రాజధానిలోని వివిధ ప్రాంతాలనుంచి వినియోగదారులు ఫిర్యాదులు చేస్తున్నారు.

ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతి ప్రకారం పాల ప్రొడెక్టు వ్యాపారులు పాల సీసాలను ప్రయివేట్ వ్యక్తులు తీసుకుని తిరాయి పద్ధతిపై ఇండ్లకు అందజేస్తున్నారు. ఇలా ఇండ్లకు యివ్వబడుతున్న కొన్ని సీసాల మూతలు తొలగించబడి పాలలో కల్తీ జరుగుతున్నట్లు కనుగొనడం జరిగింది.

ఈ కల్తీ గురించి వెంటనే దర్యాప్తు జరిపించి అవసరమైతే ప్రత్యేక రుసుంను వసూలు చేసి పాల వ్యాను ద్వారానే సరాసరి ఇండ్లవద్దకు పాలసీసాల సరఫరా అయ్యేటట్లు చూడవలసిందిగా సికిందరాబాద్ పౌరులు పాల కమిషనరుకు విజ్ఞప్తి చేశారు. నల్లకుంట, చిక్కడపల్లి, ఇసామియాబజార్ మొదలైన చోట్ల నుంచి కూడా పాలలో కల్తీ గురించి ఫిర్యాదులు వస్తున్నాయి.

బంట్రోతు మంత్రి అయిన వైనం!

ఒకే యింటిలో యిద్దరు ప్రతీదాన్నుంచి లుగా పుంటూ, యిద్దరూ ఒకేచోట చదువు సాగించారు. ధనవంతుల అబ్బాయి పేదవాడ్ని పదివిస్తాడు. తన ఆత్మీయుడిగా పరిగణిస్తాడు.

విధి బలీయమైనది. చెయ్యని నేరానికి బహుమతి అయినాడు పేదవాడు. ఇలు వదిలి వెళ్ళాడు. చదువు మానుకొన్నాడు. చివరికి బంట్రోతు ఉద్యోగం చేపట్టాడు. దేవుడి దర్శన అనూహ్యములు. అంటుకే తన బాల్యమిత్రుడు కలెక్టరుగా వస్తే, అతడి దగ్గరే బంట్రుతనగా నిలబడ్డాడు.

అట్టి బంట్రోతు ప్రజల నమ్మకాన్ని తన్ని సాంధాడు. ఎన్నికలలో గెలిచి మినిస్టరు అయ్యాడు. ఈ ఉదంతం గీతా ఆర్ట్స్ వారి "బంట్రోతు భార్య" చిత్రంలో కనిపిస్తుంది. బంట్రోతుగా, ఎనిసి రుగాచలం నటించాడు. అల్లురామలింగయ్య సమర్పించు ఈచిత్రానికి దాసరి నారాయణరావు దర్శకుడు.

దినఫలం

14 5 1974 మంగళవారం

శక సం. 1896 వైశాఖ మాసం 24

★ మేషం:—మీ కంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. దైనందిన కార్యాలు నెరవేరతాయి.

★ వృషభం:—మిత్రులకుసహాయంచేస్తారు. ప్రయాణాలు వాయిదా పడతాయి. విద్యార్థులు కాలక్షేపాల్లో పాల్గొంటారు.

★ మిథునం:— ఆందోళన కలుగుతుంది. మీతాలూకామనుష్యులేమిమ్మల్నివ్యతిరేకిస్తారు.

★ కర్కాటకం:—ఇతరులతో కంటే చేసే వ్యాపారాలు బాగుంటాయి. బంధు మిత్రులను కలుస్తుంటారు.

★ సింహం:—సాటివారితో మాట పట్టింపులు తగవు. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

★ కన్య:—వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సహనముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి.

★ తుల:—మీ కార్యక్రమాలు అడ్డుపడి ఉంటాయి. సాటివారితో గౌరవ ప్రాపర్యాలు బాగుంటాయి.

★ వృశ్చికం:—వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. వినోద కార్యక్రమాలలో పాల్గొంటారు.

★ ధనుస్సు:—వృత్తిలో ప్రయోజనం గల సంభాషణలును జరుపగలరు. మాతన విషయములు తెలుసుకొంటారు.

★ మకరం:—ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. శుభకార్యాలు విషయంలో అనుకూలత అభివృద్ధిస్తుంది.

★ కుంభం:—మీ ప్రయత్నాలకు అటంకాలు వస్తాయి. కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది.

★ మీనం:—ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. విద్యానైపుణ్యానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

— మహేష్.

చెట్టుకొమ్మ విరిగిపడి బాలిక దుర్మరణం

విజయనగరం, మే 12: ఇక్కడ పూల్‌బాగ్ రోడ్‌లో మొన్న సాయంకాలం ఒక చెట్టుకొమ్మవిరిగిపడడంలో రమణమ్మ అనే పది సంవత్సరాల బాలిక అక్కడికక్కడే మరణించింది. మరి పెక్కుమంది గాయపడ్డారు. (స్వ. వి.)

—:o:—

మహేటుని వెంకటసరసయ్యమృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 13: శ్రీ మహేటుని వెంకటసరసయ్య 46 ఇక్కడ గురువారం గుండెధర్మం చెందారు. ఆయనకు యిద్దరు కుమారులు, ఒక కుమార్తె. ఆంధ్రపత్రిక హైదరాబాద్ ఏజంటు శ్రీ ఎం. శివన్నారాయణ వారి పెద్ద కుమారుడు.

జనసంఘంతో వామపక్షాల పొత్తు: ప్రధాని తీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, మే 13: పార్లమెంటులోనూ, రాష్ట్ర గోవా సభలలోనూ కొన్ని వామపక్షాలు జనసంఘంలో సంబంధాలు పెట్టుకొనడం పట్ల, ఆ పార్టీకి గౌరవాన్ని ఆపాదించినట్లు అయిందని, ప్రధానమంత్రి శ్రీమతి గాంధి అన్నారు.

జనసంఘం శాసన సభ్యులు, ఎం. పి. లలో చాలా మంది ఆర్. ఎస్. ఎస్. కు చెందినవారని, కాంగ్రెసును వ్యతిరేకించే ఉత్సాహంలో వామపక్షాలు కొన్ని సమయాలలో ఈ విషయం విస్మరించి వివిధ సమస్యల పై వాటితో చేతులు కలుపుతున్నాయనీ, ఆర్. ఎస్. ఎస్. పై నిషేధ తీసుకోవడానికి ఇది అవరోధంగా ఉన్నదనీ కూడా ఆమె మతతత్వ వ్యతిరేక పార్లమెంటరీయన్లు సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

కొన్ని రాజకీయ పక్షాలు మత తత్వంతో పోరాడ బదులు కాంగ్రెసు వ్యతిరేక రాజకీయలలో కూరుకుపోతాయనీ, మత సంస్థల పట్ల ప్రభుత్వం కటినంగా వ్యవహరించడానికి ఇది కూడా ఒక అవరోధంగా ఉన్నదనీ శ్రీమతి గాంధి అన్నారు.

అల్పసంఖ్యాక వర్గాల వారికి సర్వీసులలో తగు ప్రాధాన్యం కల్పించే విషయం ప్రస్తావించి, ఈ సమస్యను సవివరంగా పరిశీలించాలని ప్రధానమంత్రి అన్నారు. ఈ సందర్భంలో నిర్ణయించబడిన విధానాలు అమలు జరిగేట్లు చూచేందుకు వివిధ స్థాయిలలో కృషి జరగాలని కూడా ఆమె తెల్పారు.

—:o:—

రు. 40 లక్షలతో కృష్ణాజిల్లాలో రహదార్ల అభివృద్ధి: శ్రీ చనుమోలు ప్రకటన

(స్వకీయ విలేఖరి)

గన్నవరం, మే 13: ఈ ఏడాది రోడ్లకు గాను జిల్లాలో దాదాపు రు. 40 లక్షల వరకు వస్తుందని, రెండు, మూడేళ్లలో యీ జిల్లాలోని రహదార్లు అభివృద్ధి చెందుతాయని నిన్న సాయంత్రం ఇక్కడ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖామంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు వాగ్దానం చేశారు.

గత నెల 29వ జరిగిన సంఘటన ఆయన ప్రస్తావిస్తూ, మార్క్సిస్టు కమ్యూనిస్టులకిది కొత్తకాదని, కవాలని చేయుటలేనని కార్యకర్తలు సమిష్టి కృషిచేసి, ప్రభుత్వ కార్యక్రమాలు పేదల కందుబాటు చూడాలని మంత్రి శ్రీ వెంకట్రావు హితవు చెప్పారు.

బ్లాక్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీమూలాల్రావు వెంకటేశ్వరరావు తొలుత స్వాగతం చెప్పారు.

జిల్లాసమితి చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించిమాట్లాడుతూ, సమిష్టి కృషితో కాంగ్రెసు కార్యకర్తలు పేదల శ్రేయస్సుకై పార్టీ పటిష్టతకు కంకణం కట్టాలని ఉద్బోధించారు.

సర్వశ్రీ శ్రీ జాస్తి వెంకటేశ్వరరావు, శ్రీ కానగల్లని వెంకటరత్నం, శ్రీ పుల్లయ్య ప్రభృతులు సభావిర్భాటులో కృషి చేశారు.

ఎం. ఎల్. ఎ. శ్రీ అక్కినేని భాస్కరరావు శ్రీమతి సరోజిని ఆనందబాయ్, డి. నారాయణరావు, పి. ఆదినారాయణ ప్రభృతులు ప్రసంగించారు. గన్నవరం ఎం. ఎల్. ఎ. శ

సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్

(భారత ప్రభుత్వ యూజమాన్య సంస్థ)

టెండర్లు కోరబడు నోటీసు

ఈ క్రింద వివరించిన పనులకు సి. డబ్ల్యు. సి., సి. పి. డబ్ల్యు. డి. సిం. ఇనిస్, రైల్వేలు మరియు రాష్ట్ర పి. డబ్ల్యు.డి.యందు ఆమోదింపబడి ఆగిన వర్గమునకు చెందిన కంట్రాక్టర్ల నుండి నిర్ణీత షెడ్యూలు ఫారములలో బిడ్డరు రేటు టెండర్లు తేది 29.5.74 సా. 8 గంటలవరకు యీ ప్రకటన ద్వారా కోరబడుచున్నవి. ఈ టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, 24, 1 వ మెయిన్‌రోడ్, గాంధినగర్, అడయారు, మద్రాసు—600020 వారి ఆఫీసునందు అదే దినమున సా. 3.30 గంటలకు ఆనమయమున హాజరైయున్న కంట్రాక్టర్లు లేక వారి అధికారముగల ప్రజెంట్లు సమక్షమున తెరువబడును.

పనిపేరు : నిజామాబాద్‌నందు2500 టి.ఎం.టి. ల కపాసిటీగల ఆహార ధాన్యముల గిడ్డంగిని తోడ్పులోడ్లలోను మరియు ఎలెక్ట్రికల్ ఇన్‌స్టలేషనులలోను నిర్మించుట.

ఎస్టిమేటు విలువ: రు. 1,50,443

ఎర్నెస్టు సొమ్ము : రు. 3761

టెండర్లు పిలువబడినవాటిని పూర్తి వివరములు గల నోటీసును షెడ్యూల్లతో సహా గల కాపీ ఒకటికి రు. 10 (తిరుగు జమరాదు) వంతున చెల్లించి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, 24, 1 వ మెయిన్‌రోడ్, గాంధినగర్, అడయారు, మద్రాసు—600020 నుండిగాని లేక అసిస్టెంటు ఇంజనీరు, సెంట్రల్ వేర్ హౌస్, నాంపల్లి, హైదరాబాద్—500001 నుండిగాని పని దినములలో యేనాడైననూ ఉదయము 10 గంటలు మరియు సా. 4 గంటలు మధ్య పొంద వచ్చును. టెండర్లు తెరువబడుటకు నిర్ణయింపబడిన తేదీకి రెండు దినములకు ముందుగా టెండరు షెడ్యూళ్లు మరియు డాకుమెంట్లు జారీ చేయడము నిలుపబడునని గుర్తింపగోరడమైనది.

రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు దాఖలుపర్చిన యెడలనే టెండరు డాక్యుమెంట్లు జారీ చేయబడును.

(మల్కాన్ సింగ్)
అసిస్టెంటు ఇంజనీరు ఇన్—చార్జి.

ట్రయినింగ్

డీడియో మెకానిక్స్, స్పేషర్ మాస్టర్లు, టెలిఫోన్ ఆపరేటర్ల ఉద్యోగాలకు శిక్షణ ఇవ్వబడును. పూర్తి వివరాలకు 50 పైసల స్టాంపులు ఈక్రింది అడ్రసుకు పంపాలి.
A. P. T. T. College (Recognised) Tilak Road, Tirupati.

పుస్తకములు

గృహసంజీవి : పానుకాటుకు, తేలుకాటుకు, చర్మరోగములు, తలనొప్పులు, పరిటిజము, పులిపిరి, కర్ణరోగములు, చుక్కలు, స్త్రీలవ్యాధులు, తిమ్మిరులు,కీళ్ళనొప్పులు, చెమటరోగము,గడ్డలు, వాపులు,శూలలు, నోటివ్యాధులు మొదలగు అనేక రోగములుపడబ్బుబర్చలేకుండా కారంసెట్టివారి "గృహసంజీవి" గ్రంథముద్వారా మీ ఇంటివద్దనుండి పిలిచేసిరోండి.రు. 1.50యు.ఎం.ఓ.చేసినవారికి పంపబడును. K.L.N. Publications, Lalbahadur Nagar, Tirupati.

మిలిటరీ ఇంజినీరు సర్వీసెస్

విశాఖపట్నము నందు నావికుల ఇన్‌స్ట్రక్షన్ యేర్పాటు చేయుటకుగాను దేవి 20—5—1974 నందు టీప్ ఇంజనీరు, సదరన్ జోన్, పోర్ట్ బ్లెయింట్ జార్జి, మద్రాస్—9 వారిచేత టెండర్లు కొరకై దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ పనియొక్క యస్టిమేటు విలువ రు. 10 లక్షలు. వివరములకు తేదీ 8—5—1974 గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.
davp 683(72)/74

మిషనరీ

"మోడీ"నుండి నగువుతికి ఆగిన పర్యంక్షిపు యంత్రములు (రేకులు,డ్రిల్లింగ్‌లు, వెల్డింగ్ ట్రాన్సుఫార్మర్లు, గ్రైండర్లు,సేవర్లు, స్క్రేపర్లు) ప్రింటింగు ప్రెసులు, సా మిల్లు యంత్రములకొనండి. దక్షిణఇండియాఅంతటా వేలాది యంత్రములు పనిచేయుచున్నవి.బదులు యోండ్లుపోనీ. సరసమైన ధరలు. వందలాది యంత్రములు సంసిద్ధముగా నున్నవి. మా షోరూములకు విచ్చేయండి.సంతృప్తిచెందండి. హైర్‌పర్చేస్ పనతులకూడా వెంటనే లభించును.28/ఇ, పోస్టుఆఫీసువీధి,మద్రాసు—1

భారత్-బంగ్లా సంబంధాల పటిష్టతకు తోడ్పడే చర్యలు : శ్రీమతి గాంధితో ముజిబ్ చర్చ

న్యూఢిల్లీ, మే 13: బంగ్లాదేశ్ ప్రధాని షెఖ్‌ముజిబుర్ రహ్మాన్ ఇక్కడకు వచ్చిన కొన్ని గంటలలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో, ఉభయ దేశాల మధ్య వ్రస్తుతం నెలకొనివున్న అత్యంత మైత్రీ పూర్వక సంబంధాలను పటిష్టం చేయడానికి తోడ్పడే అంశాలను గురించి విస్తృత మైన చర్చలు ప్రారంభించారు.

70 నిమిషాల సేపు ఉభయ దేశల ప్రధానులు సలహాదారులు లేకుండా చర్చలు జరిపారు. ఆ తర్వాత ఉభయదేశాల విదేశాంగ వాణిజ్య, నీటిపారుదల శాఖల మంత్రులు ఈ చర్చలలో పాల్గొన్నారు. గంగా నదీ జలాల పంపిణీ, ఉభయ దేశాలమధ్య వాణిజ్యం, ఉపఖండం వ్యవహారాలను గురించి వీరు చర్చలు జరిపారు.

నిన్న రోజు చర్చలు ముగిసిన అనంతరం ఉభయ దేశాల విదేశాంగ మంత్రులు శ్రీ స్వరణ్‌సింగ్, శ్రీ డాక్టర్ కమల్‌హొస్సేన్‌లు ఒక ప్రకటనలో ఈ చర్చలు చాలా సుహృద్భావ పూర్వకంగా మైత్రీ పూర్వకంగా జరిగినట్లు చెప్పారు.

ఉభయ దేశాల ప్రధానులు సలహాదారులు లేకుండా చర్చలు జరిపిన సందర్భంలో ఉభయ దేశాల సీనియర్ అధికారులు విడిగా సమావేశం కానున్న ఉభయ దేశాల ప్రధానులు చర్చించే అంశాలను గురించి వీరు సంప్రతింపులు జరిపారు.

నిన్న మధ్యాహ్నం జరిగిన మంత్రివర్గ స్థాయి సమావేశంలో ఉభయ దేశాల వాణిజ్య మంత్రులు శ్రీ డి. పి. చటోపాధ్యాయ, ఖండోకర్‌ముస్తాక్ అహ్మద్‌లు రేపు వాణిజ్య వ్యవహారాల మైత్రి తమ సీనియర్ అధికారులతో కలసి మళ్లీ చర్చించాలని నిర్ణయించడం జరిగింది.

బంగ్లాదేశ్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ నూరుల్‌ఇస్లామ్, భారత ప్రణాళిక సంఘం సభ్యుడు డాక్టర్ సుకుమార్ చక్రవర్తులు ఉభయ దేశాల మధ్య దీర్ఘ కాలిక సహకారాలను గురించి ఆర్థిక సహకారాన్ని గురించి చర్చించారు.

భారత బంగ్లాదేశ్‌లతో త్వరలో పాక్ దౌత్య సంబంధాలు: భుట్టో ప్రకటన

పెకింగ్, మే 13: త్వరలో బంగ్లాదేశ్, భారత్‌లతో పాకిస్తాన్ దౌత్య సంబంధాలు ఏర్పాటు చేస్తుందని పాకిస్తాన్ ప్రధాని శ్రీ జుల్‌ఫికర్‌అలీభుట్టో ప్రకటించారు.

భారత దౌత్య అధికారి విందునుంచి దౌత్య సంబంధమైన సంఘటన వల్ల వెళ్లిపోయారు. ఆ సందర్భంలో శ్రీ భుట్టో ప్రసంగించారు. కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయాధికారానికి చైనా మద్దతు ఉంటుందని చైనా ఉపప్రధాని తెంగ్‌హిసియోపింగ్ పేర్కొన్నారు. ఈ సందర్భంలో భారత దౌత్య ఉద్యోగి వెళ్లడం జరిగింది. ఈ సంఘటన పై శ్రీ భుట్టో కొంతవరకు ప్రసంగించారు.

సుస్థితో ఉన్న ప్రధాని చౌఎన్‌లైకి మారుగా ఉపప్రధాని హాజరయ్యారు. అయితే భుట్టో చైనా నాయకుల మధ్య రెండు గంటలు జరిగిన సంభాషణలలో శ్రీ చౌ పాల్గొన్నారు.

బయటకు వెళ్లడంతో భారత దౌత్య అధికారి శ్రీ అక్షయ్ మలహోత్రా బాధ్యతలు యుతంగాను, అవివేకంగాను వ్యవహరించారని శ్రీ భుట్టో విమర్శించారు.

దక్షిణాసియాలోని అన్ని దేశాల మధ్య సామరస్యాలు సంబంధాలు నెలకొనాలని పాకిస్తాన్ చైనాలు కోరుతున్నాయన్నారు.

తమ సార్వభౌమాధికారానికి భిన్నంగా ఉండే ఎలాంటి ఏర్పాటులు పాకిస్తాన్ సహించదన్నారు.

గతంలో జరుగుతూ వచ్చిన దాన్ని ఆపివేయాలని పాకిస్తాన్ వ్రస్తుతం కోరుతున్నదని కమ్యూనిస్టు పార్టీ నాయకునికి తాము చెప్పామన్నారు.

సార్వభౌమాధికారం జోక్యం కలుగజేసుకోని విధానం ప్రాతిపదికగా అవగాహన, సర్దుబాటును తాము కోరుతున్నామని శ్రీ భుట్టో అన్నారు.

నగ్న ప్రదర్శన చూడదలచిన వారికి ఆశాభంగం

విజయవాడ, మే 13: విజయవాడ ఏలూరు రోడ్డు జంక్షన్‌లో నిన్న సాయంత్రం 4.30 గంటలకు నగ్నంగా కొందరు పరుగెడతారని కొద్ది రోజుల క్రితం ముఖ్యమైన చోట్ల చిన్న కాగితాలు అంటించారు. ఈ వింత చూడడానికి జనం గుమి కూడారు. రాక పోకలకు అంతరాయం కలుగడంతో పోలీసులు వచ్చి మూకల చెదరగొట్టారు. పలుసార్లు హెచ్చరించినా జనం గుమిగూడుతూనే ఉన్నారు. సి. ఆర్. పి. వారు కూడా రావలసి వచ్చింది. చీకటిపడే వరకు ఉన్నా నగ్నంగా ఎవరూ పరుగెడ లేదు. చివరకు ఇది ప్రహసనంలా తయారయింది. గోడలపై కాగితాలు అంటించింది ఎవరో తెలియదు కూడా.

—:o:—

చనిపోయిన గాంగ్‌మన్ కుటుంబానికి నగదు సహాయం

న్యూఢిల్లీ, మే 13 : జాన్సీవద్ద ఢిల్లీ నిర్వహణలో ఉండగా హత్యచేయబడిన గాంగ్‌మన్ గోరేలాల్ కుటుంబానికి రు 25 వేలు ప్రభుత్వం లుప్చిగిలిచ్చింది. కుటుంబ పెన్షన్ కాక పై మొత్తం అదనంగా యిచ్చారు.

నిదేయులయిన పనివారికి వివిధములయిన ప్రయోజనాలు కలుగ చేయడానికి అక్కడి అక్కడ నిర్ణయాలు తీసుకోవలసిందిగా రైల్వే మంత్రి కోరారు.

రిక్రైర్‌కానున్న నిదేయులయిన పని వారికి సర్వీసు పొడిగింపు, నిదేయులయినవారి పిల్లలకు ఉద్యోగాలు తగిన సందర్భాలలో యింకిమెంటులు తొందరగా ప్రమోషనులు మొదలయిన ప్రయోజనాలు సమకూరుస్తారు.

విద్యుత్ ఉద్యోగులకు చెందిన రెండు సంఘాల విలీనం

విజయవాడ, మే 13 : ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి సంస్థలోని విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్, ఎ. పి. యస్. ఇ. బి. ఎంప్లాయీస్ యూనియన్‌ల సంయుక్త సమావేశం శ్రీ ఎం. ఎ. శేషాద్రి అధ్యక్షతన ఇక్కడ జరిగింది.

సమావేశంలో విద్యుచ్ఛక్తి సంస్థలోని 20,000 మంది కార్మికులకు ప్రాతినిధ్యం ఉన్న యీ రెండు సంఘాలు కలసి విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ పేరుతో ఒకే సంఘంగా వ్యవహరించడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ క్రింది వారిని కొత్త కార్యవర్గానికి ఎన్నుకున్నారు.

డా. కె. మధుసూదనరావు (గౌరవ అధ్యక్షుడు), శ్రీ ఎం. వి. శేషాద్రి (అధ్యక్షుడు), శ్రీ నాగిరెడ్డి చలపతిరావు (ఉపాధ్యక్షుడు), శ్రీ పి. పాండురంగం (ఉపాధ్యక్షుడు), శ్రీ మంచిరాజు సాయిరావు (ప్రధాన కార్యదర్శి), శ్రీ బి. హెచ్. కె. శర్మ, శ్రీ వి. రంగారావు, శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం, శ్రీ మంతా సత్యనారాయణ మూర్తి, శ్రీ ఎ. రామమూర్తి (సహాయ ప్రధాన కార్యదర్శులు), శ్రీ టి. శ్రీరామమూర్తి (ఆఫీసు కార్యదర్శి), శ్రీ పి. ఎస్. ఆర్. మూర్తి (కోశాధికారి),

సమ్మేళన అతిథిగా వచ్చిన మంత్రి శ్రీ చనమోలు వెంకట్రావు సభ్యులనుద్దేశించి మాట్లాడుతూ రెండు సంఘాల కలయిక శ్లాఘనీయమని, దీనికై కృషిచేసిన నాయకులు, సభ్యులు అభినందనీయులని, కార్మిక శ్రేయస్సుకై వారి సహాయ సహకారాలుంటాయని హామీయిచ్చారు.

అధ్యక్షులు డాక్టర్ కొనేరు మధుసూదనరావు, ప్రస్తుత కార్మికోద్యమం, ఆందోళనలు గూర్చి ముచ్చటిస్తూ అందరూ సంఘటితముగా పనిచేసి, కోర్కెలు శాంతియుతంగా సాధించుకోవాలని సలహాయిచ్చారు.

శ్రీ ఎం. సాయిరావు వందన సమర్పణచేశారు

—:o:—

రైల్వే సమ్మెవల్ల బియ్యం ఎగుమతికి అవరోధం

బందరు, మే 13 : ఆహారసంస్థ గిడ్డంగిల నుండి బియ్యం ఎగుమతి రైల్వేసమ్మె వలన నిలిచిపోయినందున, బియ్యం నిల్వలు చేసేందుకు గిడ్డంగులు ఖాళీ లేనందున అరుబయట గిడ్డంగి అరుగులమీద నిల్వలు చేస్తున్నారు. ఇక్కడ గిడ్డంగులనుండి రక్షకశాఖ ఇండెంట్లుతో సహా మొత్తం 60 ఇండెంట్లు ఉన్నాయని గిడ్డంగుల అధికారి తెలియచేశారు.

రైలు పనివారల సమ్మె కారణంగా ఆయా శాఖల ఇన్‌ఛార్జీలు మినహా ఇతర సిబ్బంది ఎవరు హాజరుకాలేదు. నిత్యం మొత్తం ఏడు రైళ్లు నడిచేవి. ఇప్పుడు ఒకటండి మాత్రమే నడుస్తున్నది. ఉదయం 6.15 గంటలకు బయలుదేరి తిరిగి సాయంత్రం 9 గంటలకు తిరిగివస్తున్నది. (స్వ.వి.)

ఆర్థిక సంక్షోభంపై చర్చలతో లోక్‌సభ సమావేశాలు పూర్తి

న్యూఢిల్లీ, మే 13 : పార్లమెంటు బడ్జెట్ సమావేశంలోని చర్చలలో ఆర్థిక సంక్షోభం ప్రధాన చర్చనీయాంశమైంది. అయితే ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచే సూచనలు కనిపించ లేదు.

సాధారణ బడ్జెట్, రైల్వే బడ్జెట్టు ఆమోదించబడినవి. తంతి తపాలా రేట్లు పెంచబడినవి. వీటివల్ల ప్రజలపై రు.400 కోట్లమేరకు అదనపు భారం పడింది.

ఈ సమావేశంలో చర్చలలో పాల్గొన్న సభ్యులు ధరలపెరుగుదల, నిత్యావసర వస్తువుల కొరత గురించి పలుసార్లు హెచ్చరించారు.

గోధుమ, వస్త్రాలు, అవుషధాల ధరలు పెంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. పెట్రోల్, ట్యూబులపై గల కంట్రోలును రద్దుచేసినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

ముడినూనె ధరల పెరుగుదల, దీనివల్ల పెట్రోలు, కిరోసిన్, తదితర పెట్రోలియం సరకుల ధరలు కూడా పెరగడం వల్ల ద్రవ్యోల్బణం ఒత్తిడి మరింతగా పెరిగింది.

ప్రభుత్వ రంగం సంస్థలు మెరుగుపడినా పని ప్రభుత్వం తెలిపింది.

లోక్‌సభ సమావేశాలు మూడుమాసాల పాటు జరిగి ముగుస్తున్న సందర్భంలో రైల్వే సమ్మె జరుగుతున్న దృష్ట్యా ప్రభుత్వంపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానం తెచ్చాయి. దీనిపై తీవ్రంగా చర్చ జరిగిన తర్వాత వీగిపోయింది. చర్చలో రైల్వే సమ్మె ముఖ్యంగా ప్రస్తావనకు వచ్చింది. రైల్వే సిబ్బంది నాయకుల, అరెస్టులపైనా, ఢిల్లీ, అల్వర్లపైనా హింసా తీర్మానాలు ప్రతిపాదించడంలో ప్రతిపక్షాలు నిజయం సాధించాయి.

ప్రభుత్వ విధానాల వైఫల్యమే ఆర్థిక దుస్థితికి కారణమని ప్రతిపక్షాలు విమర్శించాయి..

ప్రజల ఇబ్బందులను ఆసరాగా తీసుకుని ప్రతిపక్షాలు తమ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నవని ప్రభుత్వం ఖండించింది.

కేంద్రప్రభుత్వ ఆసుపత్రులలో జూనియర్ డాక్టర్ల సమ్మె ముగిసినందుకు పార్లమెంటు హర్షం తెలిపింది.

ఉత్తర, తూర్పు రాష్ట్రాలలో విద్యుచ్ఛక్తి కొరతవల్ల పార్లమెంటు ఉభయ సభలు ఆందోళన వ్యక్త పరచాయి.

బడ్జెట్ సమావేశం జరుగుతున్నకాలంలోనే భారత్, బంగ్లాదేశ్ పాకిస్తాన్‌ల మధ్య ఢిల్లీలో త్రైపాక్షిక ఒప్పందం కుదరడం ముఖ్య విశేషం.

—:o:—

రెండు వాటు బాంబులతో ఒకని అరెస్టు

కర్నూలు, మే 13 : నందికొట్కూరు తాలూకా అబ్దుల్లాపురంకు చెందిన కమతం బాలన్నను అళగడ్డనద్ద అరెస్టు చేశారు. అతనివద్ద రెండు నాటు బాంబులున్నాయి. కేసు దర్యాప్తు చేస్తున్నారు. స్వ.వి.

రైల్వేశాఖ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, మే 13 : గత 24 గంటల లోను ప్రయాణికుల రైలుబండ్లు, గూడ్సు బండ్లు రాకపోకలలో చెప్పతగిన పెరుగుదల ఉందని రైల్వేశాఖ ప్రతినిధి పేర్కొన్నారు.

కాల్కా—హావుడా మెయిల్ యిక్కడకు వచ్చి హావుడాకు బయలుదేరి వెళ్లిందన్నారు. ముప్పైరెండు ఎక్స్‌ప్రెసు సర్వీసులకి వచ్చింది. బొంబాయికి ఫ్రాంటియర్, పంజాబ్‌మెయిల్ బండ్లు వెళ్లాయన్నారు.

బొంబాయి పూనాల మధ్య డక్కన్‌క్వీన్ రాక పోకలు ప్రారంభించింది.

మొగల్‌సరాయ్ యార్డ్‌లో సిబ్బందిహాజరు పెరుగుతున్నదన్నారు. యార్డులోని అన్ని విభాగాలు పనిచేస్తున్నాయి. అవసరమున్నవుడు పెట్రోలియం ఉత్పత్తుల రవాణా జరుగుతున్నదన్నారు.

బొంబాయి ప్రాంతంలో శివారు రైలు బండ్ల రాకపోకలు మెరుగవుతున్నాయి. కలకత్తా, మద్రాసులలో పరిస్థితి కూడా మెరుగుగానే ఉంది.

ప్రయాణికుల రైలుబండ్ల రాకపోకలు మే మొదటి తేదీనాటి స్థాయిపై 70 శాతం పెరిగాయన్నారు..

—:o:—

తూర్పుగోదావరి జిల్లాకు మంచినీటి సరఫరా: రు. 2లక్షలు మంజూరు

కాకినాడ, మే 13 : పెదశంకర్లపూడిలో 38 గ్రహాలు గల షెడ్యూల్డ్ కులాల తెగ కాలనీకి పంచాయతీ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు.

తూర్పు గోదావరి జిల్లాలో మంచి నీటి సప్లయికి ప్రభుత్వం రెండు లక్షలు రూపాయలు మంజూరు చేసిందన్నారు. అనావృష్టి సహాయ కార్యక్రమాలకు మూడు లక్షలు మంజూరు త్వరలో చేస్తారు.

శంఖవరం సమితి అధ్యక్షుడు శ్రీ పి. వి. నరసింహారావు స్వాగతం చెప్పారు. కాకిన సభ్యుడు శ్రీ జోగిరాజు అధ్యక్షత వహించారు. (స్వ.వి)

—:o:—

సమ్మెలోచేరని యు. పి. రైల్వే స్టేషన్ మాస్టర్లు

లక్నో, మే 13 : నేటి నుంచి రైల్వే సమ్మెలో చేరవలసిన స్టేషన్‌మాస్టర్లు ఇక్కడి రైల్వేజరు కాలేదని రాష్ట్ర ప్రభుత్వానికి ఉదయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

కృతనిశ్చయంతో పోరాటం కొనసాగింపు: రైల్వేపనివారికార్యాచరణ సమితి ప్రకటన

న్యూఢిల్లీ, మే 13: రైల్వే కార్మిక నాయకులలో అభిప్రాయ భేదాలున్నాయని పెత్రోవను పట్టించే వార్తలు వస్తున్నాయని సమ్మె సాగిస్తున్న రైల్వే కార్మికులు యీ వార్తల విషయం జాగ్రత్తగా ఉండాలని కార్యాచరణ సంఘం హెచ్చరించింది. కృత నిశ్చయంతో సమైక్యంగా పోరాటం సాగించవలసిందిగా కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

సంప్రతింపుల ద్వారా పరిష్కారం సాధించి సమ్మె విరమింపచేయడానికి ప్రభుత్వం పై వత్తిడి తేవలసిందిగా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

కార్యాచరణ సంఘంలో అరెస్టు కాని నాయకులు, శ్రీ ప్రియగుప్తా, శ్రీమతి పార్వతీకృష్ణన్‌లు సోషలిస్టు పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలో పత్రికా విలేకరులను కలుసుకున్నారు.

కార్యాలయం ఉన్న చోట పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఉంది. తాము అరెస్టులను ప్రతిఘటించమని శ్రీమతి కృష్ణన్ విలేకరులతో అన్నారు.

రైల్వే పనివారి కోర్కెల విషయంలో సంప్రతింపుల ద్వారా న్యాయమైన పరిష్కారం సాధించాలన్న దృఢ సంకల్పాన్ని కార్యాచరణ సంఘం పునరుద్ఘాటించింది. సమ్మె దారులను జాతివ్యతిరేక శక్తులు నడుపుతున్నాయని , సమ్మెను అణచి వేస్తామని రైల్వే మంత్రి చెప్పినట్లుగా పేర్కొనబడే ప్రకటనను ప్రజలు గుర్తుంచుకోవాలని కోరారు. సంప్రతింపుల ద్వారా పరిష్కారం కుదుర్చుకోవాలని ప్రభుత్వం కోరడం లేదని యీ ప్రకటన చెపుతున్నదన్నారు.

ఎలాంటి జాప్యం లేకుండా ప్రభుత్వం తమ మొండి వైఖరిని విడనాడి సంప్రతింపులు జరుపడానికి చర్యలు ప్రారంభిస్తే ప్రయాణికుల యిబ్బందులు దేశ ఆర్థిక యిబ్బందులు అధిగమించవచ్చునన్నారు.

అరెస్టు చేసిన పని వారిని విచారించి శిక్షలు చెప్పడాన్ని వెంటనే నిలుపుదల చేయాలన్నారు.

రైల్వే పని వారిని అరెస్టు చేయడమే గాకుండా వారి కుటుంబాలవారిని భయపెడుతున్నారని, గేలిచేస్తున్నారని అన్నారు. దురుసుగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. రైల్వే క్వార్టర్ల నుంచి ఖాళీ చేయించడం, నీరు, విద్యుత్ సరఫరాలు నిలిపి వేయడం వంటి బెదరింపులు అపివేయాలని కోరారు.

—:o:—

బస్సు ప్రమాదంలో నలుగురి మృతి

రాజకోట, మే 13 : ఇక్కడకు 40 కి. మీ. దూరంలో నిన్న సాయంత్రం రోడ్డు రవాణా సంస్థ బస్సు వంతెన కిడ్డీలను ఢీకొని బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మరణించారు.

కర్ణాటక శాసన మండలిలో కాంగ్రెసు మెజారిటీ

బెంగుళూరు, మే 13: కర్ణాటక శాసన మండలికి స్థానిక సంస్థల నియోజక వర్గాల నుండి ఏడు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అయిదు స్థానాలను కాంగ్రెసు గెలుచుకుంది. (శ్రీ అర్స్ మంత్రివర్గం అధికారంలోకి వచ్చిన తరువాత శాసనమండలిలో మొదటిసారి మెజారిటీ వస్తున్నది. మిగిలిన రెండు స్థానాలు సంస్థా కాంగ్రెసుకు లభించాయి. 63 మంది సభ్యులు గల శాసనమండలిలో కాంగ్రెసు బలం 31 కి చేరింది. శాసన మండలి రేపు సమావేశం అవుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజావనులు, రహదారులు మరియు భవనముల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము.
నెల్లూరు సర్కిలు నెల్లూరు. టెలిఫోను నంబరు 1085

టిఎం టెండరు నోటీసు నం 5/74-75 తేది 25—4—74

సీలువేసిన టెండర్లు లమ్‌సమ్ కాంట్రాక్టు ఎద్దతిపై నెల్లూరు రహదారులు మరియు భవనముల శాఖ నెల్లూరు సర్కిలు సూపరింటెండింగ ఇంజనీరు వారిచే యీ క్రింద ఉదహరించబడిన పనులకు ఎదురుగా సూచించిన ప్రకారము రిజిస్టరు అయిన కంట్రాక్టర్ల నుండి తేది 31—5—74 మధ్యాహ్నము 3 గంటలవరకు (ఎ. యస్. టి.) నెల్లూరులో వారి కార్యాలయము వద్ద తీసికొనబడును. టెండర్లు అదేరోజు మధ్యాహ్నము 3—30 గంటలకు సూపరింటెండింగ ఇంజనీరు వారిచే గాని, వారి ద్వారా అధికారము పొందిన వారిచేగా తెరువబడును.

టెండరు షెడ్యూలు కోరువారు తాము సివిల పనులకు సరియైన క్లాసులు కంట్రాక్టర్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనుల శాఖలో రిజిస్టరు అయినట్లు దాఖలా చూపవలయును.

పరుస నంబరు	పనియొక్క పేరు	పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు షెడ్యూలు అమ్మే చోటు	టెండరు ఫారము వెల	బయానా సొమ్ము	పని పూర్తియగు కాలము	టెండరు షెడ్యూలు అమ్మే తేదీ మరియు సమయము
				రు. పై.	రు.		
1.	మద్రాసు—చిత్తూరు — బెంగుళూరురోడ్డు మైలు 87 5వద్ద ప్రస్తుత వున్న బ్రిడ్జి వెడల్పుచేయుట.	చిత్తూరు	72—10	1300	9 నెలలు	నుండి 111	
2.	అరకోణం—రేణిగుంట — కడపరోడ్డు కి.మీ.58.00 నుండి68.00వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట.	తిరుపతి	72—10	2050	9 నెలలు	నుండి 111	
3.	పుంగనూరు—పురిచెర్ల — రోడ్డు గొట్టిగలు కి.మీ. 30.40 నుండి 34.00 వరకు ప్రత్యేకమరమ్మత్తులు చేయుట.	తిరుపతి	72—10	1110	6 నెలలు	నుండి 111	

టెండరు షెడ్యూలు కొరకు సూపరింటెండింగ ఇంజనీరు (రహదారులు—భవనములు) సర్కిలు, నెల్లూరు వారికి 22—5—74 తేది సాయంత్రం 5 గంటలలోగా చేరునట్లు దరఖాస్తు లు పంపవలయును. దరఖాస్తులలో టెండరు షెడ్యూలు ఖరీదు నాల్గవ కాలమలో సూచించిన విధముగా పనికి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు—భవనములు) డివిజను వారి ఖాతా "882. పి. డబ్ల్యు. డి. అదర్ రెమిటెన్సెస్" పద్దునకు యే గవర్నమెంటు ట్రెజరీలోనైనా జమచేసిన చలానా జతచేసి పంపవలయును. "టెండరు షెడ్యూలు అతీత పరిస్థితిలో యుండునా వాపసు యివ్వబడదు.

పైన ఉదహరించిన ప్రకారము ప్రధమదరావిలి, సొమ్ము సదరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (రహదారులు—భవనములు) దివీసను వారి ఖాతా "843 సిరీ డిపాజిట్స్1 రెమిట్యాడిపెబిలు"కు చెల్లించిన చలానాల సదరు టెండరులో జతపర్చవలయును. అట్టి ప్రధమ దరావతు సొమ్ము చెల్లించిన చలానాలు జతపరచబడని టెండర్లు పరిగణింపబడవు.

టెండరు షెడ్యూలు తేది 24—5—74 నుండి 27—5—74 వరకు పైన ఉదహరించిన పనులకు సూపరింటెండింగ ఇంజనీరు వారి కార్యాలయము నుండి ఆఫీసు పనివేళలు కాలపరిమితులలో పొందవలయును. పోస్టు ద్వారా టెండరు షెడ్యూలులు పంపబడవు. టెండరు షెడ్యూలులు సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము వద్దకు వచ్చి స్వయముగా తీసికొన వలయును.

సదరు సూపరింటెండింగు ఇంజనీరువారు యే టెండరునైనను, లేదా మొత్తము టెండర్లనైనను, ఏ కారణము చెబుకకుండా తిరస్కరించు అధికారము కలిగియున్నారు.

(సం) సయ్యద్ బాబ్‌షా మొహియుద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ,
నెల్లూరు. సర్కిలు, నెల్లూరు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.



మీ వాహనం నడుపులకు, నిర్వహణకు అయే అదిక వ్యయము తగ్గించటానికి మంచి షాక్ అబ్సార్బర్లు వుంటే చాలా? చాలదు. కావలసినది క్రూసేడర్. శక్తివంతమైన ఎన్‌ఫీల్డ్ క్రూసేడర్ మీకు నిజంగా పెట్రోలు పొదుపు చేస్తుంది — ఒక లీటరు పెట్రోలుకు ఎక్కువ కిలో మీటర్ల చొరం నడిపింది. అంతేకాదు. క్రూసేడర్‌ను కనిష్ట నిర్వహణా వ్యయంతో నడిపించవచ్చును. అనేక లక్షణాలలో దీనికి సామ్యములున్నవి ఎన్‌ఫీల్డ్ బుల్లెట్‌లో — నిరుపమానమైన మా మరొక మోటారు సైకిలు. గ్రామ వీధులైనా, నగర రహదారులైనా — సమానమైన సులభ్యంతో క్రూసేడర్ నడుస్తుంది. క్రూసేడర్‌ను నడిపించి చూడండి. అది మీకు బాగా సేవచేస్తుంది. బాగా పొదుపు చేస్తుంది.

దేశమంతటా విస్తరిల్లి, 170 కి పైగా వున్న అమ్మకం మరియు సర్వీసు డీలర్లు.

పొదుపు చేయాలా? సుఖప్రయాణం జూరు కొనవలసినది క్రూసేడర్.

ఎన్‌ఫీల్డ్ ఇండియా లిమిటెడ్
మద్రాసు
వీరు మాత్రమే సెల్లింగ్ ఏజెంట్లు:
ది మెడ్రాస్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు - ఢిల్లీ - బెంగుళూరు

Crusader

గ్రాండ్ ప్రిక్స్ రాలీ

FDS EI 2027 TEL

డీలర్లు : ఆసోసియేటెడ్ ట్రేడర్స్ (టక్కర్) కాజీమాన్షన్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్—3. * ఆర్. ఎస్. మోటార్సు, సుభాస్ రోడ్, క

భక్త్యంజలి

శ్రీ వి. వేణుగోపాల్

తెలుగు మహాజన సమాజం, మద్రాసు-5. అధ్యక్షులు (1966-74)
తెలుగు మహాజన సమాజమునకు పదునాలుగు సంవత్సరములుగ అధ్యక్షులైయుండి అపారమైన సేవచేసిన మాన్యులు, చిరస్మరణీయులు శ్రీ వేణుగోపాల్‌గారిని సంస్మరించుచు, వారి ఆత్మ శాంతికొరకు సమాజం సభ్యులు భక్తి పూర్వకముగ అంజలి మరిస్తున్నారు.

తెలుగు మహాజన సమాజం సభ్యులు.

అధిక ధరలను ఆనందంగా అధిగమించండి

55 వ డ్రా తేదీ : 30 మే 1974

మార్గం హర్యానా లాటరీయే!

14500 బహుమతులలో రు 4,00,000
1 వ బహుమతి : రు 100000
2 వ బహుమతి : గజల్ కారు
3 వ బహుమతి : రాజధూత్ స్కూటర్

ఇదివరకే 81241 మందికి రు 2.81 కోట్లు పంచబడినది

హెచ్. కె. జెయిన్, ఐ ఏ యస్.
డైరెక్టర్, హర్యానా స్టేట్ లాటరీస్, చండీఘర్

మీకుకావలసినది ఎంచుకోండి.

మర్ఫీ నుంచి ప్రత్యేకమైన 2-బ్యాండ్ల శ్రేణిలో



ఇది.... మిస్సీ డిలక్స్



లేక ఇది.... మ్యూజిక్ మాస్టర్ డిలక్స్



లేక ఇది.... మిస్సీ మాస్టర్



లేక ఇది.... మ్యాజిక్
....మీకు సరైనది

మర్ఫీ

మీ జీవితానికి సంగీతం ప్రసాదిస్తుంది

SIMOES/MU/69/TEL

బీహారులో మశూచివల్ల 10 వేలమందిమృతి

పాట్నా, మే 13 : ఈ దేశంలో ఇంత వరకు బీహారు రాష్ట్రంలో మశూచి వ్యాధి సోకినందువల్ల పదివేల మంది మరణించారని కేంద్ర విద్య, సాంఘిక సంక్షేమ శాఖ ఉప మంత్రి శ్రీ డి. పి. యాదవ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

సాంఘీక్ జిల్లాలోను దాని పరిసర ప్రాంతాలలోను మశూచి వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో యువకులు పాల్గొనడానికి ప్రత్యేక గ్రాంటులు మంజూరు చేసేందుకు వెంటనే చర్యలు తీసుకొనబడినవని ఆయన చెప్పారు.

కాం॥ నాయకత్వం మార్పుకు కర్ణాటక లెజిస్లేటర్ల విజ్ఞప్తి

బెంగుళూరు, మే 13 : కర్ణాటకలో కాంగ్రెసు పార్టీ నాయకత్వంలో మార్పును తీసుకురావాలని నూరుమందికి పైగా రాష్ట్ర కాంగ్రెస్‌లెజిస్లేటర్లు అధిష్టానవర్గాన్ని కోరుతున్నారు. ఈ విషయమై తీవ్రంగా ప్రచారం జరుగుతున్నది.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తుండటం, శ్రీ అర్స్ మంత్రివర్గం చేసిన లోటుపాట్లు, పి.డబ్ల్యు.డి.మంత్రి శ్రీ చన్న బసప్ప అసెంబ్లీలో వెల్లడించిన విషయాలను—పార్టీ నాయకత్వమును మార్చాలనడానికి కారణాలుగా చూపుతూ ఈలెజిస్లేటర్లు అధిష్టానవర్గంవారికి సుదీర్ఘమైన ఒక లేఖ వ్రాసినట్లు తెలుస్తున్నది.

సంఘ వ్యతిరేకమైన కార్యకలాపాలకుపూనుకునేకొత్తవర్గం కాంగ్రెసువాదులు బయలుదేరుతున్నారని, తన మాటనెగ్గించుకునేందుకు వారు మంత్రులపై వత్తిడి తెస్తున్నారని, యిందువల్ల పార్టీ ప్రతిష్ఠకు భంగకరమైన పరిణామాలు పార్టీలో వచ్చాయని శ్రీ చన్న బసప్ప గత గురువారం అసెంబ్లీలో చెప్పారు.

రాష్ట్రంలో తాజారాజకీయ పరిస్థితిని, పరిణామాలను అధిష్టానవర్గంవారికి, రాష్ట్రానికి చెందిన ఎం.పి.లకు తెలియజేసే నిమిత్తం ఢిల్లీకి పోవాలని కొందరు ప్రముఖ కాంగ్రెసు సభ్యులు అనుకుంటున్నారు. కె.పి.సి.సి. అధ్యక్ష పదవికి త్వరలో ఎన్నిక జరిపించాలని కూడా వారు కోరుతారట. (స్వ.వి.)

—:o:—

కేంద్ర ఉపకార వేతనాలకు పరీక్షలు :

డి. ఇ. ఒ. వివరణ

(స్వకీయ విలేఖరి)

బందరు, మే 13 : ప్రభుత్వము గుర్తించిన సెకెండ్రియల్ సెకెండరీ పాఠశాలలలో చదవడానికి భారతప్రభుత్వము వారి మెరిట్ స్కాలర్‌షిప్‌లను నిర్ణయించేందుకు వచ్చే జూన్‌లో ప్రతి జిల్లా కేంద్రంలోను పరీక్షలు జరుగనున్నట్లు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. సత్యనారాయణ తెలియజేశారు. వచ్చే జనవరి 1వ తేదికి 11 ఏళ్ల నిండి, 13 ఏళ్లు నిండని బాలబాలికలు ఈ పరీక్షలకు కూర్చోవచ్చు. అయితే వారి తలిదండ్రులు ఆదాయం నెలకు రు. 500 మించకూడదు. మొత్తం స్కాలర్‌షిప్‌లలో 20 శాతం షెడ్యూల్డ్ తరగతులకు, తెగలకు కేటాయిస్తారు.

ఈ పరీక్షకు నిర్ణీతమైన ఫారంలను విద్యాశాఖ డైరెక్టరుకు యీ నెల 31వ తేదీలోగా పంపాలి. ఈ ఫారాల కోసం యీ నెల 25 లోగా జిల్లా విద్యాశాఖాధికారికి వ్రాసుకోవాలి.

—:o:—

తరచు సమ్మెలు :

కార్మికనాయకుని విమర్శ

కొత్తగూడెం, మే 13 : రాజకీయ ఉద్దేశాలతో చైనా, రష్యాల నుంచి ఆర్థిక సహాయం పొందే కార్మిక సంఘములను నమ్ముకుంటే, కార్మికులకు భవిష్యత్తు ఉండదని గనుల కార్మికులను భారత జాతీయ గనుల కార్మికుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ శాంతి మెహతా హెచ్చరించారు.

ఐ. ఎన్. టి. యు. సి. కి అనుబంధ సంస్థగా ఉన్న ఆంధ్రప్రదేశ్ సింగరేణి బొగ్గు గనుల మజ్దూర్ సంఘ ఆధ్వర్యంలో జరిగిన కార్మికుల సభలో శ్రీ మెహతా మాట్లాడుతూ ప్రజావసర సర్వీసులలో యిటీవల తరచుగా జరుగుతున్న సమ్మెలపట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత జాతీయ ఆర్థిక వ్యవస్థ దృష్ట్యా ఇలాంటి సమ్మెలను వీలయినంత వరకు జరగకుండా చూడాలన్నారు. స్వల్ప విషయాలపై ఆందోళన తగదనీ, అందువల్ల జాతి అభివృద్ధి దెబ్బతింటుందనీ అన్నారు.

సింగరేణిలోని రెండుశాఖలవారు సమైక్యతా విధి క్రింద ఆయనకు వెయ్యి పంతున డబ్బు అందజేశారు.

—:o:—

రైలు ప్రమాదంలో 19 మందికి గాయాలు

కలకత్తా, మే 13 : ఖరగ్‌పూర్‌వెళ్లే లోకల్‌రైలుబండి శంకరైల్ వద్ద హావురా—రాంచి ఎక్స్‌ప్రెసు వెనుకభాగాన్ని ఢీకొన్నది. ఈ ప్రమాదంలో 19 మంది గాయపడ్డారు. ఇద్దరికి తీవ్ర గాయాలయినాయి.

రాత్రి 8 గంటలకు యిక్కడ బయలుదేరిన లోకల్‌రైలు శంకరైల్ వద్ద క్లియరన్స్ కోసం వేచివున్న రాంచి ఎక్స్‌ప్రెస్ వెనుక భాగాన్ని ఢీకొంది. రాంచి ఎక్స్‌ప్రెస్ చివరి పెట్టె లోకల్ రైలు రెండు పెట్టెల పట్టాలు తప్పాయి. ఎక్స్‌ప్రెసు ప్రయాణం సాగించింది. గాయపడినవారిని హావురా ఆసుపత్రికి బస్సులో చేర్చారు. ఇక్కడకు 16. కి.మీ. దూరంలో యీ ప్రమాదం జరిగింది.

లోక్‌సభకు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నిక

లఖ్నో, మే 13 : బిజనోర్ (రిజర్వు) పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ రామ్ దయాల్ పోటీ లేకుండా ఎన్నికైనట్లు నేడు ప్రకటించారు. ఆయన ప్రత్యర్థులు శ్రీ హర్‌పూర్‌సింగ్, (బి. కె. డి.), శ్రీ సంగ్రమసింగ్ (జ. సం) నేడు తమ నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకున్నారు.

—:o:—

శాసనసభ్యుని ప్రమాణ స్వీకారం

హైదరాబాద్ మే 13: ఆలంపురంనియోజకవర్గం నుండి శాసనసభకుఎన్నికయిన కాంగ్రెస్ సభ్యుడు శ్రీ టి.రాజశేఖర్‌రెడ్డి ఇటీవల శాసనసభాపతి కార్యాలయంలో ప్రమాణస్వీకారం జేశారు, సభాపతి శ్రీ సిడతల రంగారెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు.

రాష్ట్రంలో నీటిపారుదలతో సాగయ్యే ప్రాంతం తగ్గుదల

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 13: 1971—72లో రాష్ట్రంలో వివిధ ఇరిగేషన్ పనుల ద్వారా నీటిపారుదల సౌకర్యం కల్పించబడిన నికర ప్రాంతం, అంతకు ముందు సంవత్సరం కంటే ఒక శాతం తగ్గింది.

1947—71 లో యీ ప్రాంతం 3313017 హెక్టార్లుకాగా 71—72లో యిది 2997568 హెక్టార్లుగా, వుంది. అనగా నీటిపారుదల సౌకర్యం కల్పించబడిన ప్రాంతం 3,15,449 హెక్టార్లు లేదా 1 శాతం తగ్గింది.

ఆర్థిక, గణాంకశాఖవారు తయారుచేసిన సీజను— పంటల నివేదికలో యింకా క్రింది వివరాలు వెల్లడించబడినవి: ఆంధ్ర ప్రాంతంలో పంట పెట్టబడిన మొత్తం ప్రాంతంలో ఎక్కువ శాతం ప్రాంతానికి నీటి పారుదల సౌకర్యం కల్పించబడినది పశ్చిమ, గోదావరి జిల్లాలో. ఈ జిల్లాలో 75.4 శాతం ప్రాంతానికి నీటి పారుదల సౌకర్యం కల్పించబడింది. కృష్ణా జిల్లాలో 62.7 శాతం, తూర్పు గోదావరి జిల్లాలో 62.8 శాతం, నెల్లూరు జిల్లాలో 62.7 శాతం ప్రాంతాలకు నీటిపారుదల సౌకర్యం కల్పించబడింది.

కాల్వల ద్వారా నీటిపారుదల సౌకర్యం కల్పించబడిన నికర ప్రాంతం 1520888 హెక్టార్లు. ఇది నీటిపారుదల సౌకర్యం కల్పించబడిన మొత్తం నికర ప్రాంతంలో 50.7 శాతం అవుతుంది. ఇది అంతకు ముందు సంవత్సరం 15,78,825 హెక్టార్లుగా వుండినది.

ఆంధ్ర ప్రాంతంలో కాల్వలవలన నీటి పారుదల సౌకర్యం కల్పించబడిన నికర ప్రాంతం 1342592 హెక్టార్లు.

గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాలలో కాల్వల ద్వారా నీటిపారుదల సౌకర్యం పొందిన ప్రాంతం శాతం ఎక్కువగా వుంది. ఇది రాష్ట్రంమొత్తం మీద కాల్వల ద్వారా నీటి పారుదల సౌకర్యం కల్పించబడిన ప్రాంతంలో 62.8 శాతం.

చెరువుల క్రింద నీటిపారుదల వున్న నికర ప్రాంతము 812760 హెక్టార్లు. ఇది రాష్ట్రంలో మొత్తం నీటి పారుదల సౌకర్యం కల్పించబడిన ప్రాంతంలో 27.1 శాతం. గత ఏడాది చెరువుల క్రింద నీటి పారుదల సౌకర్యం కల్పించబడిన ప్రాంతము 11,12,171 హెక్టార్లు. చెరువుల క్రింద నీటిపారుదల సౌకర్యం కల్పించబడిన ప్రాంతం ఎక్కువగా వున్నవి శ్రీకాకుళం, విశాఖజిల్లాలు. రాష్ట్రంలో చెరువుల క్రింద నీటిపారుదలగల మొత్తం ప్రాంతంలో 32.5 శాతం ప్రాంతం యీ రెండు జిల్లాలలోనే వుంది.

రాష్ట్రం బావుల క్రింద నీటి పారుదల సౌకర్యం కల్పించబడిన ప్రాంతం 567598 హెక్టార్లు. ఇది రాష్ట్రంలో నీటి పారుదల గల మొత్తం ప్రాంతంలో 18.9 శాతం. ఉభయ గోదావరి, కృష్ణా, నెల్లూరు జిల్లాలలో గొట్టపుబావుల ద్వారా నీటి పారుదలసౌకర్యం కల్పించబడిన నికర ప్రాంతం ఎక్కువగా వుంటున్నది. ఇది రాష్ట్రంలో గొట్టపు బావుల క్రింద పోగయ్యే ప్రాంతంలో 93.4 శాతం.

చిత్తూరు, కడప, అనంతపురం, ప్రకాశం నెల్లూరు, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో బావులు ప్రధానమైన నీటివనరు. ఈ జిల్లాలలో బావుల కింద మొత్తం 4,60,165 హెక్టార్లుకు నీటిపారుదల సౌకర్యం కల్పించబడినది. ఈ ప్రాంతం రాష్ట్రంలో బావుల క్రింద సాగయ్యేమొత్తం ప్రాంతంలో 92.9 శాతం.

తణుకు కళాశాలకు భూరి విరాళం

తణుకు, మే 13: శ్రీ చిట్టూరి ఇంద్రయ్య స్మారక ప్రభుత్వ ఆర్ట్సుఅండ్ సైన్సు కళాశాల 6వ వార్షికోత్సవాలకు ఇటీవల కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ సి. వి. గుప్తరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి శ్రీ టి. పి. ఆనందకుమార్ (జిల్లా రెవిన్యూ ఆఫీసరు) తమ ప్రసంగములో కాలేజి భవనములున్ను స్థలము కాలేజి పేరిట పట్టా వ్రాసే ఏర్పాటు తాను చేస్తానని హర్షధ్వానముల మధ్య ప్రకటించారు.

శ్రీ చిట్టూరి వెంకటేశ్వర్రావు తమ ప్రసంగములో తాము లోగడ యిచ్చిన 2 లక్షల నిరాళము గాక ఈ నెలాఖరులోగా రు. 50000 రూపాయలు విరాళం ఇస్తున్నట్టు హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. ప్రభుత్వ శ్రేణిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

మొదటి రోజు సభకు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు. 2 వ రోజు సభకు పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. ఎస్. వి. రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. విద్యార్థి నాయకుడు శ్రీ జె. వి. వి. ఎస్. ప్రసాద్ విద్యార్థుల తరపున స్వాగతం చెప్పారు. సభల అనంతరం సైన్సుపరిషత్తులు జరిగినవి. కళాశాల ఇంగ్లీషు శాఖ అధిపతి శ్రీ దూళిపాళ లక్ష్మణరావుకు డాక్టర్ ఆఫ్‌ఫిలాసఫీ వచ్చినందుకు వారిని సన్మానించారు. (స్వ.వి.)

జూన్ 5 న బీహార్ అసెంబ్లీ సమావేశం

పాట్నా, మే 13: బీహార్ శాసనసభకజూన్ 5 న తిరిగి సమావేశమవుతుంది. రాష్ట్ర గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారె ఈ మేరకు ఉత్తర్వులు చేశారు.

పాశ్చాత్య దేశాలలో పలురోగాలకు మూలం: బ్రిటిష్ నిపుణుని వివరణ

న్యూఢిల్లీ, మే 13 : అభివృద్ధి చెందిన పశ్చిమ దేశాలలో అనేక అరోగ్య సమస్యలు సరియైన కారణం అర్థంకాక అర్థరధ్యాన్నైనా ఆ వ్యధ పొందు రోగులు చాలామంది వారిని భుజించడం మేలని బ్రిటిష్ పోషకాహార నిపుణుడు తెలుపుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాలవారు ఈ విషయంలో సిద్ధిగా పాశ్చాత్యులను అనుసరించగ పరిణామాలు వారిని ఈ సమస్యలేవి బాధించవని కూడా అయన పేర్కొన్నారు.

బ్రిటిష్ వైద్య సంఘానికి చెందిన డా. డెనిస్ పి. బర్కిట్ ఇందుకు సంబంధించిన సమాచారం చాలా ప్రాగు చేశారు:

ఆహారపదార్థాలు దూరం ఉంటే ఈ పల్లని పొరను తొలగించడంవలనే దృష్టి ప్రమాదం సుఖమేహం, గాస్ట్రిక్, హృద్రోగాలు, పుండ్లబద్ధకం, అపెండిసైటిస్, పెద్ద ప్రేగులో కేన్సరు వ్యాధి రావటం వంటివి జరుగుతూ ఉంటాయని అయన పేర్కొన్నారు. ఈ పొర తొలగించబడిన ధాన్యాలను, ప్రత్యేకించి గోధుమ ఆహారంగా తీసుకొంటే ఈ రోగాలను అరికట్టవచ్చును. అంటే రొట్టెలు రొట్టెకు బదులుపూర్తి గోధుమలో లభ్యమయిన రొట్టె రిసాల్గమాటు. చక్కెర, నూడాయిలు తక్కువగా భుజించాలి, మనం తినే ఆహారంలో తవుడు పదార్థం కొంత ఉండాలి.

ఇటీవలి వరకు ఈ పొరను రోగ కారకంగా పరిగణించడం జరిగింది. అందువల్ల పోషకాహారాన్ని గురించి జరిగిన పరిశోధనలకి దీనిని గురించి ఎవరూ పట్టించుకోలేదు అంటారు డా. బర్కిట్.

ఆఫ్రికా గ్రామవాసులలో గ్రామీణ పట్టణ ధాన్యాలను, బంగాళ, చిక్కుడు గింజలను, కూరలను పై పొట్టు తీసివేయబడనవి తమకు మేలంగా వారికి ఈ రోగాలు అసలు రావటం లేదని అయన పరిశోధనలవల్ల తెలిసింది.

పిండి పదార్థాలు దూర ఈ పొరను తొలగించిన ఆహారంలో చక్కెర పదార్థం అధికంగా ఉంటుంది. భుజించే ఆహారం ఎక్కువ కేలరీలలో భుజించేటందువల్ల స్థూల మాంద్యం సంభవిస్తుందంటారు అయన. అయన తెలిపారు.

ఫెర్నాండెజ్‌కు కరుణానిధి ముద్దతు

మద్రాసు మే 13: అమెరికా తేజెలులో కైదాలో నున్న సమతావాదులు జరుపుదలయని సమాచారం సంఘం అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చేసిన సూచన సమాచితంగావున్నదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిక్కడ విలేకరులవారితో అన్నారు.

కేంద్రదేశాలకు వ్యతిరేకమైన ఫెర్నాండెజ్ లాంటి ఇతర కైదీ సిబ్బంది వారుకుల తాము కేంద్రప్రభుత్వం వెంటనే తిరిగి భారతదేశానికి రప్పించడం అవసరమని అయన చెప్పారు.

తమిళనాడులో కైదీ సమ్మె జరుగుతున్నా పరిస్థితి ప్రశాంతంగానే వున్నదని అయన తెలిపారు.

మే 17 వ తేదీ ముఖ్యకేంద్రాలలో విడుదల !



శ్రద్ధాంజలి

కీ॥ శ॥ శ్రీ పడాల పుల్లారెడ్డి

మా భవిష్యత్తు కోసం నిరంతరమైన కృషిలో జీవితాన్ని అంకితం చేసి, ధ్యేయాన్ని సాధించి, మీ జీవిత గమ్యాన్ని చేరుకొని సరిగా, ఈనాటికి రెండు యుగాలు గడిచినవి.

ఈనాటి మీ ద్వితీయ దివ్య పుణ్యవర్ధంతి సందర్భమున ఇదే మా శ్రద్ధాంజలి.

ఇట్లు :— కుమారులు, కుమార్తె.
పంచలపాడు, గుం.గో.జిల్లా, తేది 14.5.74

మీర్జాపురంరాజా మృతి

నూజివీడు, మే 13 : చలనచిత్రరంగ ప్రముఖులు మీర్జాపురం రాజా యిటీవల మరణించారు. సర్పంచ్ శ్రీ ఆకుల కాంతారాయుడు అధ్యక్షతను జరిగిన సంతాప సభలో సర్వశ్రీ రెబ్బుల సత్యనారాయణ కొమ్మపూడి సుబ్రహ్మణ్యం, వైద్యుల శ్రీనివాస, రావు, మడుపల్లి వెంకటసీతారామాంజనేయులు, యర్రోజు మాధవాచార్యులు మాట్లాడారు.

ఈ రోజున బయలు దేరి ఆగష్టు15న మీ వూరు వస్తున్నాను

తిరపతి

ప్రసాద్ ఇంటర్నేషనల్స్

జూలీ లవేజ్

SARADA